ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888


పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -49 పేజీలు - 8 వెల - 03/- సోమవారం 8 జూన్ 2026

# భూ సమస్యలపై రైతులతో ముఖాముఖి

**భూ సమస్యలపై రంగంలోకి సీఎం**
**క్షేత్ర స్థాయిలో స్వయంగా పరిశీలన**
**నేడు సిద్ధాంతంలో రైతులతో ముఖాముఖి**
**రీసర్వే 1.0 సమస్యల పరిష్కారంపై ఆరా**
**పొలాల్లోకి వెళ్లి వారితో చర్చలు**
**వెంట ఉండేది సర్వేయర్, వీఆర్వో మాత్రమే**
**1936 మందికి కొత్త పాస్‌పుస్తకాల పంపిణీ**
**వీరిలో 54 మంది ఇనామ్ సర్వీస్ రైతులు**



**(అమరావతి-జూన్ 07 (రిపబ్లిక్ న్యూస్):** భూముల రీసర్వే 2.0 ఎలా జరుగుతోంది.. రైతుల అభ్యర్థనలను అధికారులు పరిశీలిస్తున్నారా.. వారికి నోటీసులిచ్చాకే భూములు కొలతలు వేస్తున్నారా.. వివాదాల పరిష్కారం ఎలా ఉంటోంది.. రైతుల మనోగతం ఏమిటి.. ఈ ప్రశ్నలకు వాస్తవిక సమాధానాలు తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా రంగంలోకి దిగారు. సోమవారం ఉదయం ఆయన పశ్చిమ గోదావరి జిల్లా వాసవీ పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామాన్ని సందర్శించనున్నారు. భూ సమస్యల పరిష్కారం.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం, రెవెన్యూ అంశాలపై క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలిస్తారు. పనిలోపనిగా తొలి విడత రీసర్వేకు సంబంధించి రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్‌పుస్తకాలు కూడా పంపిణీ చేస్తారు. జగన్ హయాంలో 6,675 గ్రామాల్లో రీసర్వే జరిగితే రైతులకు అనేకానేక సమస్యలు ఎదురయ్యాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ గ్రామాల్లో సభలు నిర్వహించగా.. 8.75 లక్షల మంది ఫిర్యాదులు చేశారు. ముఖ్యంగా ఇనామ్ రైత్వారీ పట్టాలున్న రైతులకు తీవ్ర సమస్యలు ఉత్పన్నమయ్యాయి. రెవెన్యూ అధికారులు రికార్డులు, వెబ్‌ల్యాండ్ డేటా పరిశీలన చేయకుండానే..

# నేడు ఇండియా జన్‌బంధన్ భేటీ

**● హాజరుకానున్న 23 పార్టీలు ● డిఎంకె, ఆప్ విముఖత**




**న్యూఢిల్లీ, జూన్ 07 (రిపబ్లిక్ న్యూస్)::** బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడి వ్యూహాన్ని చర్చించి, ప్రతిపక్ష ఐక్యతను బలోపేతం చేసేందుకు నేడు(సోమవారం) దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిపక్షాలు భేటీ కానున్నాయి. సోమవారం కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగే 'ఇండియా జన్ బంధన్' సమావేశంలో 23 రాజకీయ పార్టీలు పాల్గొననున్నాయి. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, శివసేన (ఠాక్రే) అధినేత ఉద్ధవ్ ఠాక్రే, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ తదితరులు హాజరయ్యే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.ఈ సమావేశం 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇండియా బ్లాక్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించనుంది. జాతీయ సమస్యలపై మోడీ ప్రభుత్వాన్ని నిలదీయడానికి ఒక ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించనుంది. ప్రతిపక్ష కూటమి తన వైవిధ్యంతోనే ఐక్యంగా నిలుస్తుందని కాంగ్రెస్ పేర్కొంది. అయితే ఈ సమావేశంలో డీఎంకే, ఆప్ పార్టీలు మాత్రం పాల్గొనేందుకు విముఖత వ్యక్తం మిగతా2లో...

## 15న మోగనున్న బడిగంట

- విద్యాశాఖ ఉత్తర్వులు


2లో

## రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి : కేటీఆర్



**హైదరాబాద్,జూన్ 07 (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి అని, ఆయన నియంతలను పూజిస్తారని ఆరోపించారు. నిన్న బెంగళూరులో మిగతా2లో...

## దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు

**లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి**

**విద్యపై పెట్టే ప్రతి రూపాయి.. భవిష్యత్ తరాల కోసం పెట్టుబడి**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**


2లో

## ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ ఎలిమెంట్ రిఫైనింగ్ హబ్

**ఏర్పాటుకు పరిశీలించాలని లోకేష్ విజ్ఞప్తి**



**అమరావతిజూన్ 07 (రిపబ్లిక్ న్యూస్):** విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో ఉన్న భారీ ఖనిజ వనరుల ఆధారంగా డీప్ ప్రాసెసింగ్ అండ్ రేర్ ఎర్త్ ఎలిమెంట్ రిఫైనింగ్ హబ్‌ను ఏర్పాటుచేసే అవకాశాలను పరిశీలించాలని రష్యాకు చెందిన ప్రముఖ రేర్ ఎర్త్ మినరల్స్ సంస్థ గిరెడ్మెట్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులను విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. రష్యా పర్యటనలో భాగంగా ఆ సంస్థ ప్రతినిధులతో మాస్కోలో ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ..

# తెలంగాణ హక్కులు ఏపీకి తాకట్టు

**చంద్రబాబు ఆనందం కోసం నీటి వాటాల్లో రేవంత్ రాజీ**

**గోదావరి-కావేరి అనుసంధానంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం : మాజీ మంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్,జూన్ 07 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి మెప్పు కోసం తెలంగాణ నీటి వాటాలను సీఎం రేవంత్‌రెడ్డి తాకట్టు పెడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరి, కృష్ణా జలాల వాటాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తప్పు పట్టారు. పాలమూరు-రంగారెడ్డికి 90 టీఎంసీలు, డిండి ప్రాజెక్ట్‌కు 20 టీఎంసీల నీటికి ఏపీ ఎన్‌వోసీ ఇస్తే పోలవరం ప్రాజెక్ట్‌కు అనుకూలమని చెప్పడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దీని వల్ల అత్యధికంగా పాలమూరు జిల్లాకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. "పాలమూరుకు కేటాయించిన 90 టీఎంసీల్లో 45 మైనర్ ఇరిగేషన్, 45 డైవర్షన్ లో వచ్చేవి. పాతవి 811, కొత్తగా బ్రిజేష్ ట్రిబ్యునల్ మిగతా2లో...



## "నన్ను ఆపేటోడు తెలంగాణ గడ్డపై పుట్ట లేదు": కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జూన్ 07 (రిపబ్లిక్ న్యూస్):** "నన్ను ఆపేటోడు తెలంగాణ గడ్డపై పుట్ట లేదు..నేను మీలాగ పది పార్టీలు మారలేదు.." అని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని పొలిమేరలో అడుగు పెట్టనివ్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా ప్రతిస్పందించారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి తరహాలో తాను పది పార్టీలు మారలేదని, బిజెపిలో పుట్టానని, చనిపోయేది కూడా బిజెపిలోనేనని అన్నారు. తనను పొలిమేరలో అడుగు పెట్టనీయకుండా అడ్డుకునేటోడు ఈ గడ్డపై ఆపేటోడు పుట్టలేదని ఆయన

మిగతా2లో...

# రాష్ట్రాభివృద్ధికి కిషన్‌రెడ్డే అడ్డు

**బీజేపీలో ఉండి ఇంకోపార్టీ సహకారం తీసుకుంటున్నాడు**

**గతంలో ఇలాచేస్తేనే ఆయన్ని ప్రజలు ఓడించారు**

**రాష్ట్రంపట్ల బాధ్యత లేనట్టే వ్యవహరిస్తున్నారు**

**ఈనెల 15 తర్వాత ఆయన సంగతి చెప్తా: ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి**

**ఎంఎంసీ' పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపనలు**



**హైదరాబాద్,జూన్ 07 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మోకాలడ్డుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అహ్మదాబాద్‌లో సబర్మతీ రివర్ ఫ్రంట్, ఢిల్లీలో యమునా రివర్ ఫ్రంట్, యూపీలో గంగానది రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసుకుంటున్నారనీ, తెలంగాణలో మూసీ నదిని ప్రక్ష?ళన చేస్తామంటే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని తెలిపారు. హైదరాబాద్ మురికి నల్లగొండ ప్రజలకు కాలుష్యమై కాటేస్తున్నదనీ, ఒక వైపు ఫ్లోరైడ్ సమస్య, రెండో వైపు మూసీ కాలుష్యం, మరోవైపు చచ్చిన శవాల కళేబరాలు నల్లగొండ జిల్లాకు కొట్టుకొస్తుంటే ఆ ప్రాంత ప్రజలు

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888



# రాష్ట్రాభివృద్ధికి కిషన్‌రెడ్డే అడ్డు

(మొదటి పేజీ తరువాయి)

మూసీ ప్రక్షాళన చేయాలని కోరుతున్నారని తెలిపారు. మూసీ బాధితులకు ఇంటికి ఇల్లు, ఉపాధికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిద్దామంటే కేంద్రమంత్రి ఎందుకు ముందుకురావట్లేదని ప్రశ్నించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు అనుమతులు తేవాల్సిన బాధ్యత ఆయనకు లేదా అడిగారు. ఢిల్లీ తర్వాత రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రోరైల్ ఇప్పుడు 9వ స్థానానికి పడిపోయిందనీ, దీన్ని 122 కి.మీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపితే దాన్నకి కూడా కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని ఆరోపించారు. రీజనల్ రింగ్ రోడ్డు వస్తే 360 కిలో మీటర్ల అభివృద్ధి జరుగుతుందనీ, గడిచిన రెండున్నరేండ్లలో అభివృద్ధి పనుల సహకారం కోసం 50 సార్లు ఢిల్లీకి వెళ్లి, ఐదు సార్లు ప్రధాని మోడీని కలిసినా పనులు ఆగుతున్నాయంటే దానికి కారణం కిషన్‌రేడ్డే కాదా అని ప్రశ్నించారు. మూసీకి నిధులు, మెట్రోకు అనుమతులు, రీజనల్ రింగ్ రోడ్డును నిర్మించాలన్న బాధ్యత ఈ ప్రాంత బీజేపీ నేతలకు లేదా అని అడిగారు. ఈనెల 15లోపు కేంద్రం 75 లక్ష?ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనకుంటే, అప్పుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంగతి చెప్తామని హెచ్చరించారు. తుమ్మిడి హెట్టికి సైతం ఆయనే అడ్డుపడుతున్నారనీ, మహారాష్ట్ర సీఎంకు పదిసార్లు లేఖలు రాసినా సమాధానం ఎందుకు రావట్లేదో అర్థం చేసుకోవాలన్నారు. బీజేపీలో ఉంటూనే తెరవెనుక నుంచి మరోపార్టీ సహకారాన్ని ఆయన తీసుకుంటున్నారనీ, గతంలో ఇలా చేస్తేనే ప్రజలు ఆయన్ని ఓడించారని గుర్తుచేశారు. అభివృద్ధి పనులకు అనుమతుల కోసం కేంద్రమంత్రుల దగ్గరికి వస్తానన్నా, కిషన్‌రెడ్డి తీసుకెళ్లట్లేదనీ, కుమ్మక్కు రాజకీయాలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కలిసి వస్తే ఎల్బీ స్టేడియంలో ఆయనకు గండపెండేరం తొడుగుతామని చెప్పారు. ఆదివారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలోని ఉప్పల్ భగాయత్‌లో రూ.1511 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పదెకరాల్లో రూ.98 కోట్లతో నిర్మించనున్న 'ఎంఎంసీ' భవన నిర్మాణం, రూ.960 కోట్లతో ఏఓసీ సెంటర్‌లో ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణం, రూ.416 కోట్లతో టీకేఆర్ కాలేజీ జంక్ష?న్‌లో 6 లైన్ల ఫ్లై ఓవర్ నిర్మాణం, రూ.37.50 కోట్లతో 100 పడకల మల్కాజిగిరి జిల్లా ఆస్పత్రి భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. పరిపాలనా సౌలభ్యం కోసమే 'క్యూర్'ను ఏర్పాటు చేశామని చెప్పారు. నల్లా కనెక్ష?న్ కావాలన్నా, ఇంటి పర్మిషన్ కావాలన్నా.. ఏదైనా అధికారిని కలవాలంటే ట్యాంక్ బండ్ దగ్గరికి పోవాల్సి ఉండేదనీ, అంతదూరం వెళ్లి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకే పాలనను వికేంద్రీకరించామన్నారు. జోనల్ కమిషనర్‌కు ఉండే పరిధే డీసీపీకి కూడా ఉంటుందనీ, అన్ని శాఖల సమన్వయం కోసమే జీహెచ్ఎంసీని మూడుగా విభజించామని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తనకు సరైన సహకారం అందకపోవడంతో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని, ముఖ్యంగా ఉప్పల్, మల్కాజిగిరి ప్రాంతాల్లో ఆశించిన మేరకు అభివృద్ధి చేయలేకపోయానని అంగీకరించారు. గతంలో నగరంలో జీపీలు, జెడ్పీ, మున్సిపాల్టీలు, జీహెచ్ఎంసీ ఇలా నాలుగు రకాల పరిపాలనా విభాగాలు ఉండటంతో సహకారం సరిగ్గా అందక ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తయారుచేయడంతోపాటు రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికే 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను తీసుకొచ్చామని చెప్పారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపలనే దాదాపు 2100 స్క్వేయర్ కిలోమీటర్ల ప్రాంతంలో 1 కోటీ 34 లక్ష?ల జనాభా ఉందనీ తెలిపారు. వివిధ జిల్లాలు, రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చి ఇక్కడ నివసిస్తున్న వీరిందరికీ మౌలిక వసతులు కల్పిండానికి, పరిపాలనా సమన్వయం కోసం 'క్యూఆర్'గా నామకరణం చేసి జీహెచ్ఎంసీని 3 మున్సిపల్ కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల్లో కంటోన్మెంట్ కారిడార్ ఎలివేటెడ్ నుంచి శామిర్‌పేట మెట్రో విస్తరణ పనులతో సహా అన్ని పనులూ పూర్తి చేస్తామన్నారు. గండిపేట నుంచి గాంధీ సరోవర్ వరకు మూసీ ఫేజ్1 మొదటి విడతగా పని చేస్తున్నామనీ, ఫేజ్ 2లో నాగోల్ నుంచి గౌరెల్లి వరకు 100 రోజుల్లో మూసీ ప్రక్ష?ళన పనులను ప్రారంభిస్తామని చెప్పారు.

# 15న మోగనున్న బడిగంట

**హైదరాబాద్, మన జనప్రగతి జూన్ 07:** రాష్ట్రంలోని పాఠశాలల్లో ఈనెల15న బడి గంట మోగనుంది. ఈనెల 12వ తేదీకి బదులు 15న పునః ప్రారంభించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈమేరకు ఆదివారం విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వేసవి సెలవుల అనంతరం 12న పాఠశాలలు తిరిగి ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, ఈనెల 13న రెండో శనివారం, 14న ఆదివారం కావడంతో వేసవి సెలవులు పొడిగించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈనెల 12వ తేదీన సెలవు ఇచ్చినందున.. విద్యా సంవత్సరం నష్టపోకుండా జులై 11న రెండో శనివారం తరగతులు నిర్వహించనున్నట్టు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు."మీ స్ఫూర్తి హిట్లర్! మీ హంతక ఏజెన్సీ పేరు హైడ్రా! మీరు నియంతలను పూజిస్తూ, కూల్చివేతల గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు" అని కేటీఆర్ తన పోస్టులో ఘాటుగా విమర్శించారు. "మేం మీ అంత తెలివైన వాళ్లం కాదు రేవంత్! అందుకే మేం అంబేద్కర్ రాజ్యాంగం, గాంధీజీ దార్శనికత, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పాలించాం" అని పేర్కొన్నారు. నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైడ్రా పేరు వెనుక తనకు స్ఫూర్తి హిట్లర్ అని వెల్లడించారు. హిట్లర్ కు హైడ్రా అనే టీమ్ ఉండేదని, హిట్లర్ ప్రత్యర్థుల పనిబట్టడమే ఆ టీమ్ పని అని పేర్కొన్నారు. రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది.

## "నన్ను ఆపేటోడు తెలంగాణ గడ్డపై పుట్ట లేదు": కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహంగా అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడాన్ని ఆయన ప్రస్తావిస్తూ కలలో కూడా రాహుల్ ప్రధాని కాలేరని ఆయన తెలిపారు.

# నేడు ఇండియా జన్‌బంధన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

చేశాయి. కొన్ని పార్టీలు తమ సొంత కారణాల వల్ల ఈ ప్రత్యేక సమావేశానికి హాజరు కాలేమని తెలిపినట్టు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తెలిపారు. 'దేశంలో లక్షలాది మంది భారతీయుల ఓటు హక్కును హరించివేస్తున్నారు. ప్రతి రోజు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయిస్తున్నారు. కోట్లాది మంది ప్రజల జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నారు. ఎడతెరిపి లేకుండా పెరుగుతున్న అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ బహిరంగంగానే ఇండియా బ్లాక్‌కి దూరంగా ఉంది. కేరళలో సీపీఐ(ఎం) బీజేపీతో కుమ్మక్కయిందని కాంగ్రెస్ అగ్ర నేతలు చేసిన ఆరోపణలపై సీపీఐ(ఎం) తీవ్ర విమర్శలు చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకి లేఖ కూడా రాశారు. ఆ ఆరోపణలపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అటువంటి ఆరోపణలు ప్రతిపక్ష కూటమికి ఆధారమైన సహకార స్ఫూర్తికి విరుద్ధ మని పేర్కొన్నారు. ఆ లేఖను మిగిలిన ఇండియా బ్లాక్ పార్టీల నేతలకు కూడా పంపించారు. అయితే సీపీఐ(ఎం) 'ఇండియా జన్‌బంధన్' సమావేశానికి హాజరు కానుంది. సీపీఐ(ఎం) ప్రతినిధిగా ఆ పార్టీ రాజ్యసభ ఉపనేత జాన్ బ్రిట్టాస్ హాజరుకానున్నారు.

# నిటి ఆయోగ్ సమావేశానికి తమిళనాడు సీఎం

● ఢిల్లీకి రెండోసారి..




**చెన్నై,జూన్ 07 (రిపబ్లిక్ న్యూస్):** ఢిల్లీలో జరగనున్న నిటి ఆయోగ్ సమావేశంలో పాల్గొననున్నట్టు సంబంధిత వర్గాలు ఆదివారం తెలిపాయి. ప్రధాని మోడీ అధ్యక్షతన జూన్ 11న న్యూఢిల్లీలో నిటి ఆయోగ్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు హాజరుకానున్నారు. కేంద్రహోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలను విజయ్ కలిసే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి హోదాలో ఢిల్లీలో పర్యటించడం ఇది రెండవసారి. జాతీయ రాజధానిలో తన మొదటి పర్యటనలో విజయ్ ప్రధాని మోడీతో సమావేశమయ్యారు.రాష్ట్రవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ 2.0 (ఉయిర్ నీర్ ఇయక్కం)ను అమలు చేసేందుకు తమిళనాడు ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో ఈ నెల 2వ తేదీన ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. తమిళనాడు ముఖ్యమంత్రి, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్ సమక్షంలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ వర్చువల్ సంతకాల కార్యక్రమంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తమిళనాడు వ్యాప్తంగా తాగునీటి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, గృహాలకు సురక్షితమైన, సరిపడా తాగునీటిని నిరంతరాయంగా అందించడానికి ఈ ఒప్పందం ఒక ముఖ్యమైన ముందడుగని అధికారిక ప్రకటన తెలిపింది.

# దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు

**బోనకల్,మన జనప్రగతి జూన్ 07:** రాష్ట్రంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు కేవలం భవనాలు కావని, అవి రేపటి తరాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దే 'దార్శనిక దేవాలయాలు' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివర్ణించారు. విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం పరిధిలోని బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీపురంలోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం పరిశీలించారు.

**నాణ్యతతో.. వేగంగా పూర్తి చేయాలి** నాణ్యతతో వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ దశలో ఉన్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలోని భవన సముదాయాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాలినడకన తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్ విభాగాలు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణ ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు వేదికలుగా నిలిచే మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ ల్యాబ్ భవనాల పనులను ప్రత్యేకంగా పరిశీలించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా, నిబంధనల ప్రకారం అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. పనులను మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

**ఆలోచనే ఒక పెట్టుబడి!** విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి.. కేవలం వ్యయం కాదు, అది రాబోయే భవిష్యత్ తరాలను శక్తివంతంగా నిర్మించడం కోసం పెట్టే అద్భుతమైన పెట్టుబడి అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ?లక్ష్మీపురం స్కూల్ ఆవరణ అంతా తిరుగుతూ పనుల ప్రగతిని స్వయంగా అంచనా వేసిన డిప్యూటీ సీఎం. సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్, మెకానికల్ ల్యాబ్ భవనాల నిర్మాణ నాణ్యతపై అధికారులకు కీలక సూచనలు.

గడువులోగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సదరు కాంట్రాక్టర్ కు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర, టి డబ్ల్యూ ఐ డి సి ఈఈ జనగాం బుగ్గయ్య, డి ఈ నాగేశ్వర చారి, మండల తహసిల్దార్ చల్లూరి సుధాకర్, ఏఈ బోయిన నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు, గోవిందాపురం ఎల్, లక్ష్మీపురం సర్పంచులు మందా కరుణ, మర్రి సిలువ, ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# ఇది ట్రైలర్ మాత్రమే!.. లేకుంటే ఆందోళనలు ఉధృతం: అభిజీత్ దీప్కే

● వారంలోగా మంత్రి ప్రధాన్ దిగిపోవాల్సిందే

**న్యూఢిల్లీ,జూన్ 07 (రిపబ్లిక్ న్యూస్)::** కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా, ఇతర డిమాండ్లతో శనివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తాము నిర్వహించిన ఆందోళన కేవలం ట్రైలర్ మాత్రమేనని, మంత్రి దిగేపోయే వరకు ఆందోళన కొనసాగుతుందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. సీజేపీ ఆధ్వర్యంలో తొలిసారిగా జరిగిన నిరసనకు పెద్దయెత్తున తరలి వచ్చిన తల్లిదండ్రులు, వారి పిల్లలు, ఆందోళనకారులు, విద్యార్థులు, నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'నిన్నటి ఆందోళనకు వేలాది మంది హాజరై చరిత్ర సృష్టించారు. ఐక్యంగా ఉంటే బొద్దింకలు ఏమన్నా చేయగలవని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ఆందోళన ద్వారా ప్రభుత్వానికి ఒక ట్రైలర్ చూపించాం' అని ఆయన ట్వీట్ చేశారు.

# తెలంగాణ హక్కులు ఏపీకి తాకట్టు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పిన 194 కలిపితే 1005 టీఎంసీలు పున:పంపిణీ కింద సంక్రమిస్తాయి. అలాగే మరో45 టీఎంసీల నీటిని తెలంగాణకు ఇచ్చే విషయం ట్రిబ్యునల్ తేల్చబోతున్నది. మొత్తంగా 1050లో కనిష్టంగా 700 టీఎంసీలు రాబోతున్నాయి. ముఖ్యమంత్రి మాత్రం 90 టీఎంసీలకు ఎన్ఓసీ ఇవ్వండి అన్ని నీళ్లు విడిచిపెట్టుకుంటం అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల నీటి వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరగనుంది" అని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరిలో కేటాయించిన 968 టిఎంసీలు, కృష్ణాలో రానున్న 1050 టీఎంసీల నీటికి సంబంధించిన ప్రాజెక్టుల క్లియరెన్స్ పూర్తయిన తర్వాతనే నదుల అనుసంధానం ప్రక్రియ గురించి మాట్లాడాలన్నారు.గతంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో తాము కావేరి అనుసంధానానికి అనుకూలమనీ, అయితే ఇచ్చంపల్లి లేదా, సమ్మక్క బ్యారేజీ ద్వారా తరలించాడానికి మాత్రమే ఒప్పుకున్నామని చెప్పారు. ఇంటర్ లింకేజిలో నీటిని తరలించే క్రమంలో స్థానిక రాష్ట్రానికి 50 శాతం వాటా ఉంటుందనీ, దాన్ని తెలంగాణకు ఇవ్వకుండా ఉండేందుకు పోలవరం నుంచి నేరుగా తరలించే కుట్రకు రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో ఉన్న 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు పోరాడాలని సూచించారు. ఏపీ నీటి దోపిడిపై ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నీటి విధానం వల్ల గోదావరి, కృష్ణాలో మొత్తం 301 టీఎంసీలు నష్ట పోతామని హరీశ్‌రావు అన్నారు. "గోదావరి నీటి వాటా 968 టీంసీలో 828 టీఎంసీలకు టెక్నికల్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) అనుమతించింది. మరో 139 టీఎంసీల అనుమతులు పెండింగ్ లో ఉన్నాయి. ఒక్కసారి పోలవరం–కావేరి లింక్ అయిన తర్వాత గోదావరిపై తెలంగాణ ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను కేంద్రం అనుమంతించదు. కేడబ్ల్యూడీటీ ముందు రెండు రాష్ట్రాలు నీటి వాటాలపై తమ వాదనలు ఇప్పటికే వినిపించాయి. త్వరలో అవార్డు రానున్న సందర్భంలో తెలంగాణ తొందరపడి పాలమూరుకు ఎన్వోసీ ఇస్తే పోలవరానికి ఒప్పు కోవడమంటే కృష్ణాలో 90 టీంసీలపై హక్కులు కోల్పోవాల్సి ఉంటుంది" అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. గోదావరి కావేరీ లింక్ ప్రాజెక్టుకు, పాలమూరుకు లింక్ పెట్టడమంటే తెలంగాణ జల హక్కులను కాలరాయడమే అవుతుందన్నారు.

## భూ సమస్యలపై రైతులతో ముఖాముఖి

(మొదటి పేజీ తరువాయి)

రైత్వారీ పట్టాలున్న భూములను కూడా సర్వీసు ఇనామ్‌గా రీసర్వే రికార్డుల్లో నమోదు చేశారు. అనంతరం ఆ రైతులకు ఇనామ్(సర్వీసు) భూములుగా పట్టాలు ఇచ్చారు. ఇది పూర్తిగా అధికారులు చేసిన తప్పేనని నిర్ధారణ అయింది. సిద్ధాంతం గ్రామంలోనూ 54 మంది ఇనామ్ రైతులు ఈ తరహా సమస్యలు ఎదుర్కొన్నారు. ఇప్పుడీ సమస్యను రెవెన్యూ శాఖ పరిష్కరించింది. రీసర్వే 1.0లోని లోపాలను సరిదిద్ది రికార్డులను సవరించింది.
రైత్వారీ పట్టాలున్న రైతుల భూమి రికార్డుల్లో సర్వీసు ఇనామ్ అనే పదం తొలగించారు. వాటిని రైత్వారీ పట్టాలుగానే పరిగణించాలని, గ్రామ రెవెన్యూ రికార్డుల్లో రైతుల పేరిటే రికార్డును పొందుపరిచారు. ఇలాంటి సమస్యలు అనేక గ్రామాల్లో ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో అసలు క్షేత్రస్థాయిలో సమస్యలకు రెవెన్యూ యంత్రాంగం సరైన పరిష్కారం చూపిస్తోందో లేదో సీఎం ప్రత్యక్షంగా సిద్ధాంతంలో తెలుసుకోన్నారు. పొలాల వద్దకు వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడతారు. ఆయన వెంట గ్రామ సర్వేయర్, వీఆర్వో మాత్రమే ఉంటారు. వచ్చే ఏడాది మార్చి నాటికి భూముల రీ సర్వే 2.0 పూర్తిచేయాలని సీఎం రెవెన్యూ శాఖకు లక్ష్యాన్ని నిర్దేశించిన సంగతి తెలిసిందే. క్షేత్ర స్థాయిలో తాను ఆశించిన పురోగతి, మార్పు ఎలా ఉందో ఆయన సిద్ధాంతంలో పరిశీలిస్తారు.

ఇనామ్ రైత్వారీ పట్టాల పంపిణీ..

సిద్ధాంతం గ్రామంలో 1936 మంది రైతులకు ముఖ్యమంత్రి నూతన పట్టాదార్ పాస్‌పుస్తకాలను అందించనున్నారు. ఇందులో ఇనామ్ రైత్వారీ పట్టాలున్న రైతులు 54 మంది ఉన్నారు. ఈ రైతులకు గత ప్రభుత్వం ఇచ్చిన రికార్డుల్లో సర్వీసు ఇనామ్ అని ఉంది. ఆ పేరిటే పాస్‌పుస్తకాలు ఇచ్చారు. దీని వల్ల మూడేళ్లపాటు ఆ భూములపై లావాదేవీలు జరగలేదు. వాస్తవానికి ఆ భూములు ఎప్పుడో రైత్వారీ పట్టాలుగా మారాయి. రీ సర్వే 1.0లో వచ్చిన తప్పులను అధికారులు సరిదిద్దారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి


**అమరావతి,జూన్ 07 (రిపబ్లిక్ న్యూస్):** ఏపీలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందారు. సామర్లకోటకు చెందిన సత్యనారాయణ ( 45 ), అరుణకుమారి ( 40 ) ద్విచక్రవాహనంపై సొంత ఊరుకు వెళ్తుండగా కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు వద్ద లారీ ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంపై ఉన్న దంపతులిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు.

## ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ ఎలిమెంట్ రిఫైనింగ్ హబ్

భారతదేశానికి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు గిరెడ్మెట్ వంటి సంస్థలతో సాంకేతిక భాగస్వామ్యం భవిష్యత్తులో విలువైన అవకాశాలను తెరుస్తుందన్నారు. విస్తరిస్తున్న భారత్‌కు ఎలక్ట్రికల్ వెహికల్స్ (ఇవి), పవన విద్యుత్ మార్కెట్లకు సరఫరా చేయడానికి, గిరెడ్‌మెట్ ప్రాసెసింగ్ టెక్నాలజీని ఉపయోగించి నెల్లూరులో ఫుల్ సైకిల్ రేర్-ఎర్త్ శాశ్వత అయస్కాంతాల తయారీ కోసం నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయడానికి భాగస్వామ్యం వహించాలని కోరారు. భారతీయ టెక్ కారిడార్‌లో సిద్ధంగా ఉన్న ప్లగ్-అండ్-ప్లే ప్రయోగశాలల మద్దతుతో మెటలర్జీ అల్ట్రా-ప్యూర్ సెమీకండక్టర్ ఎలక్ట్రానిక్ మెటీరియల్స్ ల్యాబ్ సహ-స్థాపనకు చొరవ చూపాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో భాగంగా రష్యాలోని అతిపెద్ద అణుశక్తి మ్యూజియం (మాస్కో)ను మంత్రి లోకేష్ సందర్శించారు. విజ్ఞానం, చరిత్ర, సాంకేతికతల సమన్వయ వేదికగా నిలుస్తోన్న ఈ మ్యూజియంను 80 దేశాలకు పైగా చెందిన 35 లక్షల మంది సందర్శించినట్టు లోకేష్‌కు నిర్వాహకులు వివరించారు. ఒకేసారి 2,100 మంది వరకు సందర్శకులను ఆతిథ్యం ఇవ్వగల సామర్థ్యం ఈ కేంద్రానికి ఉందని పేర్కొన్నారు.

# గంగమ్మ ఆలయంలో తలగని భక్త జనం





**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 07 రిపబ్లిక్ న్యూస్**

శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది ఉదయాన్నే అమ్మవారికి విశేషాలు అలంకరణ నిర్వహించారు ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూ లైన్ లన్నీ భక్తులతో కిటికీటాలాడాలి ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం భక్తులకు మౌలిక వస్తువులు కల్పించారు. క్యూలైన్లు పెద్ద భోగం చిన్న భోగం పార్కింగ్ ఆలయ పరిసరాలలో యాత్రికుల మౌలిక వస్తువులను పర్యవేక్షించారు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో బోయకొండలో యాత్రికుల రద్దీ కనిపించింది .

**నేటి నుంచి యోగా కార్యక్రమం : ఏకాంబరం**

ఈనెల 8 నుంచి 21 వరకు శక్తి క్షేత్రం బోయకొండలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఉప కమిషన్ ఏకాంబరం తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఆలయంలోని డాలమెంటరీ భవనంలో ప్రతిరోజు యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కార్యక్రమంలో భక్తులు స్థానికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మిచ్చమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**మల్లాపూర్ జూన్ 7 (రిపబ్లిక్ న్యూస్)**

మిచ్చమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మైత్రి హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో ఓబులాపూర్ గ్రామం మరియు ఓబులాపూర్ తాండ గ్రామ పంచాయతీలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో మైత్రి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సీనియర్ వైద్యులు డాక్టర్ జేఎన్ వెంకట్ గుండె వైద్య నిపుణులు ఆదిత్య శ్రీ రామ శాస్త్రి మరియు ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ తరుణ్, పనుమనాలజిస్ట్ శ్రీనివాస్ సార్, డాక్టర్ పల్లవి, ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పిటిసి సునీత వెంకట్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. షుమారు ఐదు వందల మందికి పైగా ఈసీజీ రక్త పరీక్షలు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరానికి తోడ్పాటు అందించిన తాండ గ్రామ సర్పంచి కి అలాగే ఓబులాపూర్ గ్రామ సర్పంచ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## వృద్ధాశ్రమం లో పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**మల్లాపూర్ జూన్ 7 (రిపబ్లిక్ న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్, వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నరసింగరావు, రజని పుణ్య దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ నివేదిత వృద్ధాశ్రమంలో (ఇటిక్యాల) పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ చిలువేరి రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మల జలంధర్ , మోతే జలపతి, మాజీ సర్పంచ్ మారంపల్లి ప్రభుదాస్, మూడంపల్లి శేఖర్, ఇట్టేడి జితేందర్, ఎస అషిప్, బొల్లారపు గంగారెడ్డి, రాజోజి శ్రీనివాస్, ఎలేటి శేఖర్, మోతే రమేష్ లు తదితరులు పాల్గొన్నారు.





# పోతిరెడ్డిపల్లి గ్రామంలో అక్రమ మొరంపై ఫిర్యాదు చేస్తే కేసులు దాడులు చేయడం ఎంతవరకు సమంజసం

**ఆందోల్ ప్రతినిధి జూన్ 7 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్**

ఆందోల్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామం నూతనంగా ఏర్పాటైన గ్రామ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ స్ ను గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి హామీలల్లో భాగంగా ఎక్కడైతే ప్రజలకు ఇబ్బందిగా ఉన్నదో అక్కడ ఆ పనిని చెయ్యమని గ్రామంలో ఉన్న యువ నాయకుడు మరిపల్లి ప్రకాష్ కుమార్ అనే వ్యక్తి తేదీ 6 నాడు గ్రామంలో ఎలాంటి పర్మిషన్ లేకుండా మొరం నడుస్తున్నదనే విషయం ఆయన తెలియగానే స్థానికంగా ఉన్న ఎమ్మార్వో గారికి ఫిర్యాదు చేయడం జరిగింది . నూతనంగా ఏర్పాటైన సర్పంచ్ గారు ప్రశ్నించే గొంతు ను నొక్కాలని ఒక దురుద్దేశంతో గ్రామంలో ఉన్న కొంత మందిని కలుపుకొని ఎవరో చేసిన కంప్లైంట్ కు నువ్వే చేశావు అని సర్పంచ్ మరియు తన అనుచరులతో ఆయనపై దాడి చేయడమే కాకుండా పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం



కూడా జరిగింది ప్రజాస్వామ్యంలో భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరునికి ప్రశ్నించే హక్కు ఉంటుందని రాజ్యాంగాలు చెప్తున్న మరి పోతిరెడ్డిపల్లి గ్రామంలో మర్పల్లి ప్రకాష్ కుమార్ పోతిరెడ్డిపల్లి గ్రామంలో కబ్జాలు చేశాడా దోపిడీ చేశాడా ఎందుకు అతనిపై అంతా కక్ష సాధింపు చర్యలు అంటే ప్రశ్నించే తత్వం ఉండొద్దని ఉద్దేశంతో కొంతమందిని సమీకరించి ప్రశ్నించే గొంతును నొక్కాలని సర్పంచ్ గారు ప్రయత్నం చేస్తున్నారు అందులో భాగంగా పోతిరెడ్డిపల్లి గ్రామంలో పీల్డ్ అసిస్టెంట్గా పనిచేస్తున్న తలారి నరసింహులు ఆయన ఒక ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో ఉద్యోగం చేస్తూ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న వ్యక్తి పై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం వెంటనే పీల్డ్ అసిస్టెంట్ను తొలగించాలని మర్రిపల్లి ప్రకాష్ కుమార్ పై దాడి చేసిన వారిని వారిపై కఠిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాను

# విద్యార్థులను సన్మానించిన మార్కండేయ సేవా సమితి సభ్యులు



**మల్లాపూర్ జూన్ 7 (రిపబ్లిక్ న్యూస్)**పదవతరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులను మార్కండేయ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెమోటోను అందజేశారు. ఈ సందర్బంగా మార్కండేయ సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ విద్య ద్వారా మంచి వ్యక్తిత్వ నిర్మాణం జరుగుతుందన్నారు. ముందు ముందు మరిన్ని మంచి ర్యాంకులు తీసుకువచ్చి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ సేవా సమితి సభ్యులు గుమ్మడి మల్లేష్, బండారి మల్లేష్, ఆడెపు రాజేష్, దువ్వ నవీన్, గుమ్మడి నాగ రాజు, అరిశెల్ల శ్రీనివాస్, బండి రవిందర్, కొండబత్తిని రాజేష్, చేన్న నర్సయ్య, అందే సత్యం, కొండ గణేష్, జలందర్, రణదీర్, కొండబత్తిని హరీష్, నడిమెట్ల శ్రీనివాస్ మరియు పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయునికి 163 గ్రాముల వెండి పడిగె విరాళం.

**పాణ్యం ప్రతినిధి. జూన్ 07, (ప్రజా రిపబ్లిక్ న్యూస్),**


ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 163 గ్రాముల వెండి నాగపడిగెను ఆదివారం భక్తులు విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. ఆత్మకూరు మండలం ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న పి.నాగేంద్రుడు వారికి శ్రీ స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా యాభై వేలు విలువగల 163 గ్రాముల వెండి చుట్ట నాగపడిగెను వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతకు ఆలయ మర్యాదలతో స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శివ స్వామి, దాత కూతురు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

**భక్తుల సౌకర్యార్థం వీల్ చైర్స్ విరాళం.**

కొత్తూరు సుబ్బరాయుడు స్వామి దర్శనార్థం వచ్చే భక్తులు దివ్యాంగులు సౌకర్యార్థం కర్నూల్ రెడ్ క్రాస్



సొసైటీ సభ్యులు రెండు వీల్ చైర్స్ ఆదివారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. కర్నూల్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కే.జీ. గోవిందరెడ్డి ఆదేశముల మేరకు సభ్యులు జి. శ్రీనివాసులు, సహనాభరెడ్డిలు దేవస్థానం దర్శనార్థం వచ్చు వికలాంగుల భక్తుల సౌకర్యార్థం నిమిత్తం అన్ని దేవస్థానములకు ఇచ్చుటలో భాగంగా ఈ దేవస్థానమునకు కూడా



ఇస్తున్నట్లు వారు తెలిపారు. వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు నారాయణస్వామి, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జువ్వాడి నర్సింగరావు వివాహ వేడుకలు

### కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు



**మల్లాపూర్ జూన్ 7 (రిపబ్లిక్ న్యూస్)**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు రజిని పుణ్య దంపతుల పెళ్లిరోజు సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోతు శేఖర్ ఆధ్వర్యంలో వేంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, జువ్వాడి అభిమానులు కేక్ కట్ చేసి పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచులు మిట్టపల్లి జలపతి రెడ్డి, ఇస్లావత్ శంకర్ నాయక్, కార్యకర్తలు, మల్లేష్, సకినపల్లి శంకర్, గుగ్లవత్ మహేష్, రాజేందర్, అన్నవరం రాజు, ఐయి శేఖర్, శ్రీకాంత్, లక్ష్మణ్, జలంధర్, చిన్నారెడ్డి, గ్రామ ప్రజలు మరియు జువ్వాడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులు ఆపాలి

## నీట్ పేపర్ లీకేజీ బాధ్యులు రాజీనామా చేయాలి -అణగారిన వర్గాల గొంతుకగా బీఎస్పీ ఉద్యమం

**అనంతపురం/గుత్తి క్రైమ్,జూన్ 07,(రిపబ్లిక్ న్యూస్):**

దళితులపై జరుగుతున్న దాడులను ఆపాలని నీట్ పేపర్ లీకేజీ బాధ్యులు రాజీనామా చేయాలని బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్,బండల రామాంజ నేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా
అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని ఎస్సీ, ఎస్టీ భవనంలో బహుజన సమాజ్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గ అధ్యక్షుల ఆధ్వర్యంలో పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు.

**ప్రతి బహుజనుడికి అండగా నిలవడం పార్టీ బాధ్యత**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు చెందిన దళిత విలేకరి లక్ష్మీనారాయణకు జరిగిన అన్యాయంపై బహుజన సమాజ్ పార్టీ చేపట్టిన నిరాహార దీక్ష ఫలితంగా న్యాయం జరగడం పట్ల జిల్లా ప్రజలు, దళిత సంఘాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. అన్యాయానికి గురైన ప్రతి దళితుడు, బహుజనుడికి అండగా నిలవడం బహుజన సమాజ్ పార్టీ బాధ్యత అని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలో దళిత సంఘాలైతేనేమి, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అందరూ కూడా నిరాహార దీక్షకు సహాయ సహకారాలు



అందించినందుకు కూడా బహుజన సమాజ్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

**నిర్లక్ష్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షల్లో పేపర్ లీకేజీ ఆరోపణలు రావడం, అనంతరం పరీక్షలను రద్దు చేయడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి, ధర్మేంద్ర ప్రధాన్ , సంబంధిత ఉన్నతాధికారులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**సమస్యలపై పోరాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి**

పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు, బహుజన వర్గాలు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇటీవల కొందరు రాజకీయ నాయకులు దళితుల ఓట్లు అవసరం లేదని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఇటువంటి వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తిని అవమానపరిచేవని పేర్కొన్నారు. దళితులపై జరుగుతున్న అన్యాయాలు, వివక్ష, అవమానాలపై సమాజంలోని ప్రముఖులు స్పందించాలని కోరారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ దళితుల సమస్యలపై తన గళాన్ని వినిపించాలని విజ్ఞప్తి చేశారు. దళితులు, బహుజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, బహుజన సమాజ్ పార్టీ ఎల్లప్పుడూ అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తూనే ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.

# పారదర్శకంగా ఎరువుల అమ్మకాలు

## యాప్ ద్వారా యూరియా డీఏపి విక్రయించాలని ఆదేశాలు

**బండి ఆత్మకూరు,జూన్ 7, (రిపబ్లిక్ న్యూస్):-**
ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుండి రైతులకు ఎరువులను ఏపిఏఐఎంఎస్ యాప్ ద్వారా విక్రయించడం జరుగుతుందని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. ఎరువుల దుకాణం దారులు ప్రతీ ఒక్కరు నిబంధనలు పాటించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు సోమవారం నుండి ప్రారంభం అవుతున్నాయని ఏవో తెలిపారు. రైతులు మొదటిగా రైతు సేవ కేంద్రం సిబ్బంది వద్ద తమ పేరు,తమ భూమి వివరాలు సరి చూసుకోవాలని సూచించారు. ప్రస్తుత ఈ సీజన్లో ఏపంట వేయబోతున్నారో.. వివరాలను ముందుగానే సిబ్బందికి తెలుపాలన్నారు. దీంతో సిబ్బంది రైతుల వివరాలు ధ్రువీకరించి జాబితాను రైతు సేవా కేంద్రంలో ప్రదర్శన ఉంచుతారని ఏవో తెలిపారు. రైతులు ఎరువులను రైతుసేవ కేంద్రంలో కొనుగోలు చేయాలన్న, ప్రైవేట్ ఎరువుల దుకాణాలలో కొనుగోలు చేయాలన్న కూడా రైతు సేవ కేంద్రం సిబ్బంది జాబితాలో తమ పేరు ఉంటేనే ఎరువులు కొనే అవకాశం ఉంటుందని చెప్పారు. దిన్ని దృష్టిలో ఉంచుకుని రైతులందరూ స్థానిక రైతు సేవ కేంద్రం సిబ్బందిని వ్యవసాయ సహాయకులను సంప్రదించి మీకు సంబంధించిన



పైన సూచించిన వివరాలు సరి చూసుకోవాలని ఆయన కోరారు. రైతు సేవ కేంద్రంలో దృవీకరణ అనంతరం రైతులు రైతు సేవా కేంద్రంలంలో గాని సొసైటీల్లో గానీ రైతు నచ్చిన ప్రైవేట్ దుకాణంలో ఎరువులు కొనుగోలు చేయవచ్చని వ్యవసాయ అధికారి తెలిపారు.

**ఇనాం భూములు మరియు కౌలు రైతులకు అవకాశం**
యాప్ ద్వారా కౌలు రైతులు ఎరువులు కొనుగోలు అవకాశం ప్రభుత్వం కల్పించిందని వ్యవసాయ అధికారి తెలిపారు. కౌలు రైతులతో పాటు దేవుని మాన్యం భూములు ఇనాం భూములు ప్రభుత్వ భూములు సాగు చేసే కౌలు రైతుల వివరాలు మండల వ్యవసాయ అధికారి లాగిన్ లో పొందపరచడం జరిగిందన్నారు. వీరు కూడా యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు చేసే అవకాశం ఉందని ఏఓ పవన్ తెలిపారు. శాస్త్రవేత్తల సిఫారసు మేరకు యాప్ లో ఎరువులు కేటాయించి ఉంటాయని వివరించారు. వాటిని మూడు దఫాలుగా మాత్రమే విక్రయించడం జరుగుతుందని తెలిపారు. యాప్ ద్వారా పారదర్శకంగా రైతులకు సాగు చేసే ప్రతి ఎకరాకు సరైన సమయంలో సరైన మోతాదులో ఎరువులు రైతులకు అందజేస్తామని ఏఓ తెలిపారు. సగటున ఒక ఎకరాకు మొక్కజొన్న పంటకు నాలుగు బస్తాలు, వరి పంటకు రెండు బస్తాలు, మినుము పెసర వంటి అపరాలకు ఒక బస్తా చొప్పున శాస్త్రవేత్తలు సిఫారసు మేరకు యాప్ లో ఎరువులు పొందుపరచడం జరిగిందన్నారు. మొదటి దశ ఎరువుల కొనుగోలు అనంతరం 20 రోజుల వ్యవధి తర్వాత రెండో దఫా ఎరువులు పొందుతారని, పారదర్శకమైన, సరళమైన ఎరువుల విక్రయ విధానం వలన యూరియాను వ్యవసాయేతర అవసరాల విక్రయాల నుండి నివారించడం, సమర్థమంతమైన నియంత్రణ మరియు పర్యవేక్షణ ఉంటుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు.

# రేగుంట ప్రీమియర్ లీగ్ సీజన్-4 విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం





**మల్లాపూర్ జూన్ 7 (రిపబ్లిక్ న్యూస్)**
రేగుంటలో గత 15 రోజులుగా జరుగుతున్న రేగుంట ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ పోటీలలో భాగంగా ఫైనల్ మ్యాచ్ లో విజేతగా నిలిచిన బైరినేని చారిటబుల్ ట్రస్ట్ టీం కు ట్రోఫీతో పాటు ఇరవై వేల రూపాయలు రన్నర్ టీం గా నిలిచిన ఆర్ ఆర్ వారియర్స్ (చాంద్) టీం సభ్యులకు ట్రోఫీతో పాటు పదివేల రూపాయలు బహుమతి అందజేసిన సర్పంచ్ తీట్ల లహరి రాజేష్. ప్లేయర్స్ కి మెడల్స్ మరియు మ్యాన్ అఫ్ ది సిరీస్, మ్యాన్ అఫ్ ది మ్యాచ్ ట్రోఫీలను సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉప సర్పంచ్ గణవేణి నందిని మల్లేష్ అందజేసారు. ఈ సందర్భంగావిన్నర్ టీం గా నిలిచిన బైరినేని చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు మాట్లాడుతూ తమకు వచ్చిన ప్రైజ్ మనీలో పదివేల రూపాయలు రేగుంట ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మంచి నీటి సౌకర్యం కోసం అందిస్తామని ప్రకటించారు.. ఈ సందర్భంగా సహకరించిన సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ , ఫ్రాంచైజీ ఓనర్లకు, సహకరించిన దాతలకు మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో.. వాయుపుత్ర యూత్ సభ్యులు,ఫ్రా మేనేజ్మెంట్ సభ్యులు, రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ & స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 47 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కర్నూలులో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా

### ప్రాతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 197879 బ్యాచ్ విద్యార్థుల భావోద్వేగ సమావేశం

### గురువుల సేవలను స్మరించుకున్న పూర్వ విద్యార్థులు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 7)**
దాదాపు 47 సంవత్సరాల సుదీర్ఘ విరామం అనంతరం ప్రాతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన 197879 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కర్నూలు నగరంలోని కెఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. భావోద్వేగాలు, జ్ఞాపకాలతో నిండిన ఈ సమావేశం ఎంతో ఉత్సాహభరితంగా సాగింది.

ఈ కార్యక్రమానికి రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ డి. హుస్సేన్ సాహెబ్ అధ్యక్షత వహించారు. దీర్ఘకాలం తర్వాత సహ విద్యార్థులందరూ ఒకే వేదికపై కలుసుకోవడంతో ఆనందం వెల్లివిరిసింది.

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను ఒకచోట చేర్చడంలో కీలక పాత్ర పోషించిన కె. శివారెడ్డి (కాంట్రాక్టర్), రాయపు శివారెడ్డి (రిటైర్డ్ డైరెక్టర్ ఆఫ్ ఫింగర్ ప్రింట్స్), డి. హుస్సేన్ సాహెబ్ (రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్), మూర్తి గారి మహేశ్వర్ రెడ్డి (వ్యాపారవేత్త), ఆకురాల్పు సుబ్రహ్మణ్యం (వ్యాపారవేత్త), ఆర్. శివకుమారయ్య (రిటైర్డ్ డివిజనల్ పౌర సంబంధాల అధికారి) తదితరులకు సహ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

అధ్యక్షుడు డి. హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ 47 సంవత్సరాల తర్వాత అందరం కలుసుకోవడం జీవితంలో మరచిపోలేని అనుభూతి అని అన్నారు. అప్పటి రోజుల్లో ఉన్న పరిమిత వసతుల మధ్య కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నామని, దీనికి గురువుల ప్రోత్సాహమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. నేటి యువత కూడా కష్టపడి ముందుకు సాగాలని ఆయన సూచించారు.

రాయపు శివారెడ్డి మాట్లాడుతూ "కృషి ఉంటే మనుషులు మహనీయులు అవుతారు" అనే స్ఫూర్తితో తాను గ్రామం నుంచి ప్రారంభించి పోలీస్ శాఖలో ఉన్నత స్థాయికి చేరుకున్నానని వివరించారు. పట్టుదలతో ఏదైనా సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

కె. శివారెడ్డి మాట్లాడుతూ 47 సంవత్సరాల తర్వాత సహ విద్యార్థులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, అయితే తమ గురువులు ఈ సందర్భంలో లేకపోవడం విచారకరమని తెలిపారు. పాఠశాల రోజుల జ్ఞాపకాలు మరచిపోలేనివని భావోద్వేగంగా తెలిపారు.

ఈ సమావేశంలో విద్యార్థి దశలోని జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాలు, గజల్స్ ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగింది.

చివరగా, రిటైర్డ్ ఉద్యోగులను మరియు కార్యక్రమ విజయానికి సహకరించిన సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం విందు భోజనంతో ఈ ఆత్మీయ సమ్మేళనం ముగిసింది.

# సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు.

**తల్లికి వందనం పథకం పేరుతో వచ్చే నకిలీ లింకుల**

**పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి.**

**వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎవరికీ పంచుకోవద్దు :**

**కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**



**కర్నూలు ప్రతినిధి, జూన్ 7 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకం పేరుతో సైబర్ నేరగాళ్లు విద్యార్థుల తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుని నకిలీ లింకులు పంపి మోసాలకు పాల్పడే అవకాశం ఉందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పథకానికి సంబంధించిన దరఖాస్తులు, అర్హత వివరాలు, నగదు జమ తదితర అంశాల పేరుతో వాట్సాప్, ఎస్ఎంఎస్ లేదా సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. అటువంటి లింకుల ద్వారా బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ నంబర్, ఓటీపీలు, పాస్‌వర్డ్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి సైబర్ మోసాలకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారం కోసం అధికారిక ప్రభుత్వ వేదికలు, గ్రామ/వార్డు సచివాలయాలు లేదా సంబంధిత అధికారులను మాత్రమే సంప్రదించాలని సూచించారు. తెలియని వ్యక్తులు పంపిన లింకులను నమ్మవద్దని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఏటీఎం వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్ ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా **www.cybercrime.gov.in** పోర్టల్ లో లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారు సూచించారు.

# "మానవ జన్మ పరమార్థ సోపానం" ఆవిష్కరణలో ఆధ్యాత్మిక సందేశం జీవిత పరమార్థాన్ని తెలుసుకోవడమే అసలైన లక్ష్యం

### -ఆధ్యాత్మిక గ్రంథం ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ విజయ మనోహారి

### -ఆత్మపరిశీలన, అంతరంగ శాంతిపై ప్రాముఖ్యత








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 7)**
"మానవ జన్మ పరమార్థ సోపానం" అనే ఆధ్యాత్మిక గ్రంథం ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్పీ విజయ మనోహరి పాల్గొని ఆధ్యాత్మిక సందేశాన్ని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ జన్మ అత్యంత విలువైనదని పేర్కొన్నారు. కేవలం భౌతిక విజయాల కోసం మాత్రమే కాకుండా, మన అసలు స్వరూపాన్ని తెలుసుకొని జీవిత పరమార్థాన్ని గ్రహించడానికి ఈ జన్మ ఒక గొప్ప అవకాశం అని తెలిపారు. "మానవ జన్మ ఒక సోపానం; ఆ సోపానం ద్వారా పరమార్థాన్ని చేరుకోవడమే మన జీవిత లక్ష్యం" అనే భావన ఈ గ్రంథం ద్వారా స్పష్టమవుతోందని అన్నారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో మనిషి బాహ్య ప్రపంచ విజయాల వైపు పరుగులు తీస్తున్నప్పటికీ, అంతరంగ శాంతి కోసం అన్వేషణ కొనసాగుతూనే ఉందని ఆమె వ్యాఖ్యానించారు. ఇలాంటి సమయంలో ఆధ్యాత్మిక గ్రంథాలు మనకు దిక్సూచిలా పనిచేస్తాయని, ఈ గ్రంథం పాఠకులను ఆత్మపరిశీలన వైపు నడిపించి సత్ప్రేరణను అందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విలువైన గ్రంథాన్ని రచించిన గురుశ్రీ మేఘ శ్యామ్ గారికి ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారి ఆలోచనలు మరెందరో పాఠకులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే ఈ గ్రంథాన్ని పుస్తక రూపంలో తీసుకురావడంలో సహకరించిన కారుమూడి గణేష్ మరియు వారి సతీమణి కి అభినందనలు తెలిపారు. స్క్రీన్ టైమ్‌కు విలువనిచ్చే ఈ రోజుల్లో పుస్తక పఠనాన్ని ప్రోత్సహిస్తూ, ముఖ్యంగా యువతకు మంచి సందేశాన్ని అందించే గొప్ప ఆధ్యాత్మిక గ్రంథాన్ని సమాజానికి అందించిన గణేష్ దంపతులను ఆదర్శంగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఆధ్యాత్మిక భావజాలంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# తాగునీటి సమస్యకు పరిష్కారం

**రూ.3 లక్షలతో నూతన నీటి బోరు ప్రారంభం**

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ బాధ్యత -మంత్రి సత్యకుమార్ యాదవ్**



**శ్రీ సత్య సాయి / తాడిమర్రి, జూన్ 07,(రిపబ్లిక్ న్యూస్):**
పినదరి గ్రామ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండలం పినదరి గ్రామంలో గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం (ఎఫ్ఎఫ్‌సీ) నిధులతో రూ.3 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన నీటి బోరును మంత్రి ప్రారంభించారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్య సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. పినదరిలో ఏర్పాటు చేసిన ఈ బోరు ద్వారా గ్రామంలోని వందకు పైగా ఇళ్లకు నీటి కుళాయి కనెక్షన్ల ద్వారా నిరంతర తాగునీటి సరఫరా అందనున్నట్లు వెల్లడించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి అన్నారు. ధర్మవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం భవిష్యత్తులో మరిన్ని మౌలిక సదుపాయాల పనులు చేపడతామని హామీ మంత్రి ఇచ్చారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
సోమవారం 8 జూన్ 2026

# స్పీడ్ అప్ గా ధాన్యం కొనుగోలు

**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 7 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



జిల్లా వ్యాప్తంగా 81,266 మంది రైతుల నుంచి 3,75,471,120 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 62,363 మంది రైతులకు 664,67 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి

జిల్లావ్యాప్తంగా 260 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత --జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు స్పీడ్ అప్ గా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా 81,266 మంది రైతుల నుంచి 3,75,471,120 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 62,363 మంది రైతులకు 664,67 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి చేశామని, జిల్లావ్యాప్తంగా 260 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేసినట్లు తెలిపారు. ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడోద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని ఆదివారము ఒక ప్రకటనలో తెలిపారు.

# గ్రానైట్ ఫ్యాక్టరీలో కార్మికుడు ఆత్మహత్య

**అనంతపురం / తాడిపత్రి క్రైమ్, జూన్ 07, (రిపబ్లిక్ న్యూస్):**




ఎమ్మెస్సార్ గ్రానైట్ ఫ్యాక్టరీలో కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తాడిపత్రిలో కలకలం రేపింది. అనంతపురం జిల్లా తాడిపత్రి రూరల్ మండల పరిధిలోని చుక్కలూరు రోడ్డులో ఉన్న ఎమ్మెస్సార్ గ్రానైట్ ఫ్యాక్టరీలో రాజస్థాన్‌కు చెందిన ఓ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఫ్యాక్టరీ వారు తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమాన్యం, పోలీసులు, స్థానికులు, తోటి కార్మికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.మృతుడు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన పున్నారావుగా గుర్తించారు. ఫ్యాక్టరీలో కార్మికుడిగా పనిచేస్తున్న ఆయన శనివారం మృతిచెందినట్లు సమాచారం. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యులు రాజస్థాన్‌లో ఉండగా, ఆయన రాత్రి భార్యా పిల్లలతో ఫోన్‌లో మాట్లాడినట్లు తోటి కార్మికులు చెబుతున్నారు. కుటుంబంతో మాట్లాడిన కొద్ది గంటల్లోనే ఆత్మహత్యకు పాల్పడటం పలు అనుమానాలకు తావిస్తోందని వారు పేర్కొంటున్నారు. ఘటనకు దారితీసిన అసలు కారణాలు, ఆత్మహత్యేనా.. లేక మరేదైనా కోణం ఉందా అని పోలీసు పలు కోణాల్లో విచారణ చేపట్టారు. దర్యాప్తు అనంతరం మృతికి గల అసలు కారణాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

## బెస్త సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా చేపల హరి ప్రమాణ స్వీకారం



**అనంతపురం సంక్షేమం , జూన్ 07,(రిపబ్లిక్ న్యూస్ ):**




బెస్త సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం జిల్లా బెస్త సంక్షేమ సంఘం అధ్యక్ష పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చేపల హరి ఆదర్శనగర్‌లోని బెస్త సంఘం ప్రాంగణంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా బెస్త కుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఘన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న శింగవరం రవి, నెట్టెం బాలకృష్ణ, ఎన్‌బీకే ఫ్యాన్స్ టౌన్ అధ్యక్షుడు శ్రీధర్ తదితరులు నూతన అధ్యక్షుడిని అభినందించారు.అనంతరం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో బెస్త సమాజ సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు, కుల పెద్దలు విస్తృతంగా చర్చించారు. సమావేశంలో బెస్త సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, ఆప్కాఫ్ చైర్మన్ యాటగిరి రామప్రసాద్, బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఖాదీ బోర్డు చైర్మన్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# నేరడు గుంట గ్రామంలో ప్రజాసేవకే అంకితం గా పనిచేస్తున్న సర్పంచ్ సాయికుమార్

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 7 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



ఆందోల్ మండలం నేరేడు గుంట గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో యువతకు వృద్ధులకు వికలాంగులకు విద్యార్థులకు అనేక రకాలుగా భరోసా కల్పిస్తూ ఎవరికి ఏ సమయంలో ఆపద వచ్చిన నేనున్నానంటూ ముందుకు నడుస్తున్న వ్యక్తి సర్పంచ్ సాయికుమార్ అదే కాకుండా తనదైన శైలిలో ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే తన సొంత నిర్ణయంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని సదుద్దేశంతో టైలరింగ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది . అదేవిధంగా గ్రామంలో ఎవరు చనిపోయిన ఐదు వేల ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నారు . ఈ మధ్యకాలంలో వర్షాల వల్ల ఇల్లు కూలిపోయిన వారికి నిత్యవసర సరుకులు అందించిన సర్పంచ్ గ్రామ అభివృద్ధి తన లక్ష్యంగా పార్టీలు ఏవైతే గ్రామ అభివృద్ధి ముఖ్యంగా గ్రామానికి నిధులు కావాలని ఉద్దేశంతో మంత్రి గారిని కలిసి గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయి సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని మంత్రి గారిని కలిసి మా గ్రామానికి నిధులు ఇవ్వాలని వినతిపత్రం ఇస్తూ మాట్లాడడం జరిగింది దానికి సానుకూలంగా స్పందిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని మంత్రి గారు చెప్పడం జరిగింది మండలంలో అభివృద్ధిలో ఆర్థికంలో సేవలో ముందు బాగాన నిలబెట్టడమే నా కర్తవ్యం పని చేస్తానని సర్పంచ్ సాయికుమార్ అన్నారు

# చింతకుంట గ్రామ అంబేద్కర్ చౌరస్తాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

**ఆందోల్ ప్రతినిధి జూన్ 7 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

ఆందోల్ మండలం చింతకుంట గ్రామంలో అంబేద్కర్ సర్కిల్ చౌరస్తా వద్ద జోగుపేట నుండి మెదక్ చింతకుంట నుండి టేక్మాల్ ప్రాంతాలకు నిత్యం ప్రయాణికులతో ప్రత్యేక రద్దీగా ఉండే ప్రాంతంగా ఉన్నప్పటికీ నిత్యం అధికారులు సంగారెడ్డి మీదుగా జోగిపేట మీదుగా మెదక్ వెళుతూ ఉంటారు ప్రతి శనివారం టేక్మాల్ మార్కెట్ సంత జరుగుతుంది ఎక్కడ ఆకతాయిలు ఉంటారు ఎక్కడ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందో తక్షణ కర్తవ్యాల కింద చింతకుంట గ్రామం చౌరస్తాలో ఇప్పటివరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా మారింది చింతకుంట అంబేద్కర్ చౌరస్తా అధికారుల కళ్ళకు కనబడడం లేదా రోడ్డు మార్గాన అనేక ప్రమాదాలు జరుగుతున్న ఎక్కడనుండి



ఎక్కడ వెళుతున్న వాహనాలను గుర్తించకపోవడం ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి ఒకవేళ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఉంటే దారిన వెళ్లే వాహనాలు కొద్ది సమయపాలనతో ప్రమాదాలు జరగకుండా చూసుకునే బాధ్యతతో వాహనాలు నడుపుతుంటారు దానివల్ల ప్రమాదాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు దోహదపడతాయి నిత్యం ప్రయాణిస్తున్న ప్రజలు సీసీ కెమెరాల నిఘా లేకపోవడం వల్ల ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని ప్రయాణం చేసే పరిస్థితి జోగుపేట నుండి మెదక్ చింతకుంట నుండి టేక్మాల్ వెళ్లే ప్రయాణికులకు రోడ్డు మార్గాన వెళ్లే రోడ్లు ఇబ్బందికరంగా ఉన్న సీసీ కెమెరాల నిఘా లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు అటు ప్రయాణికులు వాహనదారులు వివిధ ఉద్యోగాల్లో విధుల్లోకి వెళ్లే ఉద్యోగస్తులు కూడా ఇబ్బంది పడతా ఉన్నారు కావున ఇప్పటికైనా జిల్లా అధికారులు తక్షణమే స్పందించి చింతకుంట అంబేద్కర్ చౌరస్తాలో మూడు దిక్కుల ప్రాంతాలు కవర్ అయ్యే విధంగా చర్యలు తీసుకొని వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు

# సమాజంలో నాలుగో స్తంభం పాత్రికేయులే

**పాత్రికేయుల పిల్లలకు ఉచిత విద్యా సామగ్రి పంపిణీ**

**పాత్రికేయులకు ఎల్లప్పుడూ పల్లె కుటుంబం రుణపడి ఉంటాం**

**పీవీకే విద్యాసంస్థల చైర్మన్ పల్లె కిషోర్ కుమార్ రెడ్డి**

**పిల్లల చదువులకు ఆటంకం కలగకూడదు**

**ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు**



**అనంతపురం ప్రతినిధి, జూన్ 07,(రిపబ్లిక్ న్యూస్):**

సమాజానికి మంచి విజ్ఞానాన్ని అందించగలిగే శక్తి కేవలం గురువులకు, పాత్రికేయులకు మాత్రమే ఉందని బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. పల్లె ఉమా ట్రస్ట్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ఉచిత విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**పుస్తకాలను పిల్లలకు మంచి మిత్రులుగా పరిచయం చేయాల్సిన అవసరం ఉంది**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి రాజకీయ నాయకుడిగా కంటే గురువుగా సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉందని తెలియజేశారు. ఒక గురువు కుమారుడిగా తాను ఎంతో గర్వపడుతున్నానని చెప్పారు. నేటి కాలంలో తల్లిదండ్రులు ఉద్యోగ, వ్యాపార ఒత్తిడితో కుటుంబ సభ్యులతో తగినంత సమయం గడపలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పిల్లలు మొబైల్ ఫోన్లకు అధికంగా అలవాటు పడటం వల్ల వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో పుస్తకాలను పిల్లలకు మంచి మిత్రులుగా పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు పుస్తక పఠనంపై దృష్టి సారించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి సహాయ సహకారాలు అందిస్తాం**

పల్లె కుటుంబానికి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు రావడంలో మీడియా కీలక పాత్ర పోషించిందని, ఆ సేవలను ఎన్నటికీ మర్చిపోలేమన్నారు. పాత్రికేయుల పట్ల తమ కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని, భవిష్యత్తులోనూ జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా 300 మందికి పైగా పాత్రికేయుల పిల్లలకు నోటుపుస్తకాలు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.

**పిల్లల చదువులకు ఆటంకం కలగకూడదు**

**ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు**

పిల్లల విద్యకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రభుత్వం, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్థిక




ఇబ్బందులు, ఇతర కారణాలతో విద్యార్థులు చదువులకు దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహకాలు కల్పిస్తే వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన కారణమని ఆయన అన్నారు. అనంతరం పాత్రికేయ కుటుంబ సభ్యులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు, పాత్రికేయులు అనిల్ కుమార్ రెడ్డి, సంతోష్ రెడ్డి, జగదీశ్, సూర్య, కేశవ్, శ్రీరాములు, రవి, సుధాకర్, ఆనంద్, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు మెరుగులు దిద్దే కళా శిక్షణ అవసరం

## గణేష్ డాన్స్ అకాడమీ సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో వక్తలు

## విద్యార్థులకు అవార్డుల ప్రదానం





**అనంతపురం ప్రతినిధి, జూన్ 07,(రిపబ్లిక్ న్యూస్):**

చిన్నారుల్లో దాగి ఉన్న కళాత్మక ప్రతిభను వెలికితీసి, వారికి సరైన దిశానిర్దేశం చేయడం ద్వారా సమాజానికి ఉత్తమ పౌరులను అందించవచ్చని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. అనంతపురం పట్టణంలోని లలిత కళా పరిషత్‌లో విష్ణు డాన్స్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన "గణేష్ డాన్స్ అకాడమీ" సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది.
కార్యక్రమానికి రాష్ట్ర ముతవల్లీల సంఘం అధ్యక్షుడు కె.యం. షకీల్ షఫీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్ల పల్లవి, బార్ కౌన్సిల్ అధ్యక్షురాలు పద్మజా, స్పందన సంస్థ ప్రతినిధి చరణ్, ప్రముఖ డాన్స్ మాస్టర్ కత్తి విజయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్యాంప్‌లో శిక్షణ పొందిన చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం అతిథులు విద్యార్థులకు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

**పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలకం**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యంలోనే పిల్లల్లోని సృజనాత్మకత, కళా నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కళలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా పిల్లల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు.వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ చిన్నారులకు నృత్య శిక్షణ అందించిన విష్ణు మాస్టర్‌ను, అకాడమీ సభ్యులను అభినందించారు. పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా కీలకమని పేర్కొన్నారు.
సామాజిక, సాంస్కృతిక విలువలను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని వక్తలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, కళాభిమానులు, అకాడమీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# టీమిండియా టీ20 కెప్టెన్సీ.. తొలిసారి స్పందించిన శ్రేయస్ అయ్యర్

భారత టీ20 జట్టుకు కొత్త కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ నియామకంఇదొక గొప్ప గౌరవమంటూ బీసీసీఐకి కృతజ్ఞతలు తెలిపిన అయ్యర్ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు ఆసియా గేమ్స్‌కు అయ్యర్ సారథ్యంభారత టీ20 క్రికెట్ జట్టుకు కొత్త కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ ఎంపికైన విషయం తెలిసిందే. ఈ కీలక బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన తొలిసారిగా స్పందించారు. రానున్న ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు 2026 ఆసియా గేమ్స్‌లోనూ టీమిండియాను అయ్యర్ నడిపించనున్నాడు. ముంబై టీ20 లీగ్‌లో ఓ మ్యాచ్ అనంతరం మాట్లాడిన అయ్యర్, తనపై నమ్మకం ఉంచిన బీసీసీఐకి కృతజ్ఞతలు తెలిపాడు.దేశానికి నాయకత్వం వహించే అవకాశం రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నాడు. "భారత్‌కు ప్రాతినిధ్యం వహించడమే ప్రత్యేకం. అలాంటిది ఇప్పుడు జట్టుకు నాయకత్వం వహించడం మరింత ఆనందాన్ని ఇస్తోంది. కేవలం పరుగులు చేయడమే కాకుండా, కెప్టెన్సీతో జట్టును విజయాల బాట పట్టించడం 'ఐసింగ్ ఆన్ ది కేక్' లాంటిది. ఇన్నేళ్లుగా నాపై అభిమానులు చూపిస్తున్న ప్రేమ, మద్దతుకు ఎప్పుడూ రుణపడి ఉంటాను" అని శ్రేయస్ అయ్యర్ వ్యాఖ్యానించాడు.కెప్టెన్సీ మార్పుపై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వివరణ మరోవైపు కెప్టెన్సీ మార్పుపై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ స్పష్టత ఇచ్చాడు. రాబోయే టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ నాయకత్వాన్ని సిద్ధం చేయాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించాడు. సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించడం తేలికైన నిర్ణయం కాదని అగార్కర్ అంగీకరించాడు. అయితే, జట్టు దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా ఈ మార్పు అవసరమైందని తెలిపాడు."అన్ని ఫార్మాట్లలో శ్రేయస్ అయ్యర్ స్థిరంగా రాణిస్తున్నాడు. అతడిలో మంచి నాయకత్వ లక్షణాలు ఉన్నాయి. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని అతడికి సారథ్య బాధ్యతలు అప్పగించాం" అని అగార్కర్ పేర్కొన్నాడు. ఈ కొత్త బాధ్యతతో శ్రేయస్ అయ్యర్ ముందు పెద్ద సవాలు ఉంది. కెప్టెన్‌గా తనను తాను నిరూపించుకోవడంతో పాటు రాబోయే కీలక టోర్నమెంట్లలో జట్టును విజయపథంలో నడిపించాల్సిన గురుతర బాధ్యత అతడిపై ఉంది.

# వైభవ్ సూర్యవంశీకి బంపరాఫర్.. యువ కెరటం కోసం బీసీసీఐ కీలక నిర్ణయం



15 ఏళ్లకే టీమిండియాలోకి వచ్చిన యువ సంచలనం వైభవ్ ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనలకు తల్లిదండ్రులను తీసుకెళ్లేందుకు అనుమతి వారి ప్రయాణ ఖర్చులన్నీ బీసీసీఐయే భరిస్తుందని ప్రకటన భారత క్రికెట్‌లో సంచలనం సృష్టించిన 15 ఏళ్ల యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి బీసీసీఐ అండగా నిలిచింది. ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శనతో తొలిసారి జాతీయ జట్టుకు ఎంపికైన వైభవ్, రాబోయే ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలకు తన తల్లిదండ్రులను వెంట తీసుకెళ్లేందుకు బీసీసీఐ అనుమతి ఇచ్చింది. అంతేగాక వారి ప్రయాణ ఖర్చులన్నీ బోర్డే భరిస్తుందని ప్రకటించింది.స్పోర్ట్‌స్టార్ కథనం ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ ఒత్తిడిని, కొత్త వాతావరణాన్ని తట్టుకుని నిలబడటానికి కుటుంబ సభ్యుల తోడు అతనికి ఎంతో సహాయపడుతుందని బీసీసీఐ భావిస్తోంది. "అతను ఇంకా చిన్నపిల్లవాడు కావడంతో కొత్త వాతావరణంలో సులభంగా సర్దుకుపోవడానికి అతని తల్లిదండ్రులను కూడా వెంట తీసుకెళ్లేందుకు అనుమతించాం. వారి ప్రయాణ ఖర్చులన్నీ బోర్డే భరిస్తుంది" అని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించినట్లు ఆ కథనం పేర్కొంది. ప్రస్తుతం వైభవ్, ట్రై-నేషన్ సిరీస్ కోసం ఇండియా-ఏ జట్టుతో కలిసి శ్రీలంక పర్యటనలో ఉన్నాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన వైభవ్ సూర్యవంశీ అసాధారణ ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ టోర్నీలో మొత్తం 776 పరుగులు సాధించి, టాప్ స్కోరర్‌గా ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. ఇందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అంతేగాక 'మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్', 'ఎమర్జింగ్ ప్లేయర్' అవార్డులను కూడా గెలుచుకున్నాడు. ఈ అద్భుత ప్రదర్శనే అతనికి ఐర్లాండ్, ఇంగ్లండ్, ఆసియా క్రీడల కోసం టీమిండియా టీ20 జట్టులో చోటు కల్పించింది.వైభవ్ తనను తానే ఎంపిక చేసుకున్నాడు: చీఫ్ సెలక్టర్ అగార్కర్ ఈ యువ ఆటగాడి ఎంపికపై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ప్రశంసల వర్షం కురిపించాడు. "వైభవ్ తన ప్రదర్శనతో తనను తానే జట్టులోకి ఎంపిక చేసుకున్నాడు. అతని గురించి మేం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్లేఆఫ్స్‌లో దాదాపు ఒంటిచేత్తో రాజస్థాన్ రాయల్స్‌ను నడిపించాడు. అంత పోటీ, ఒత్తిడి ఉండే ఐపీఎల్‌లో ఒక యువ ఆటగాడు ఈ స్థాయిలో రాణించడం అసాధారణం. అతను మ్యాచ్ గమనాన్ని మార్చగల సత్తా ఉన్న ఆటగాడు. అందుకే అతనిపై మాకు భారీ అంచనాలు ఉన్నాయి" అని అగార్కర్ స్పష్టం చేశాడు.



# 19 ఏళ్ల పిన్న వయసులో ఫ్రెంచ్ ఓపెన్ గెలిచిన రష్యన్ భామ

ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ గెలిచిన మిర్రా ఆండ్రీవా1992లో సెలెస్ తర్వాత ఈ ఘనత సాధించిన పిన్న వయస్కురాలిగా రికార్డుఫైనల్‌లో క్వాలిఫయర్ మాయా స్వాలిన్‌స్కాపై 6-3, 6-2 తేడాతో విజయంఆండ్రీవాకు ఇదే తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌టెన్నిస్ ప్రపంచంలో సరికొత్త తార ఉదయించింది. రష్యాకు చెందిన 19 ఏళ్ల మిర్రా ఆండ్రీవా ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుని చరిత్ర సృష్టించారు. శనివారం జరిగిన ఫైనల్ పోరులో పోలండ్ క్వాలిఫయర్ మాయా స్వాలిన్‌స్కాపై 6-3, 6-2 తేడాతో నేరుగా సెట్లలో విజయం సాధించారు. ఈ విజయంతో, 1992లో మోనికా సెలెస్ తర్వాత ఫ్రెంచ్ ఓపెన్ గెలుచుకున్న అతి పిన్న వయస్కురాలిగా ఆండ్రీవా సరికొత్త రికార్డును నెలకొల్పారు.ఫిలిప్ చాట్రియర్ కోర్టులో జరిగిన ఈ తుదిపోరులో ఆండ్రీవా అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. కేవలం గంటా 22 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించి తన తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను సొంతం చేసుకున్నారు. టోర్నీ ఆద్యంతం కేవలం ఒక్క సెట్ మాత్రమే కోల్పోయిన ఆండ్రీవా, ఫైనల్‌లో 25 విన్నర్లతో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు.మరోవైపు, టోర్నమెంట్‌లో వరుస విజయాలతో ఫైనల్ వరకు దూసుకొచ్చిన క్వాలిఫయర్ మాయా స్వాలిన్‌స్కా పోరాటం ఫలించలేదు. అయితే, ఓపెన్ ఎరాలో ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌కు చేరిన తొలి క్వాలిఫయర్‌గా ఆమె రికార్డు సృష్టించారు. ఈ ప్రదర్శనతో మాయా తన కెరీర్ బెస్ట్ 21వ ర్యాంకుకు చేరుకోనుండగా, విజేత ఆండ్రీవా 6వ ర్యాంకుకు చేరుకోనున్నారు. ఛాంపియన్‌గా నిలిచిన ఆండ్రీవాకు 2.8 మిలియన్ యూరోలు, రన్నరప్‌గా నిలిచిన మాయాకు 1.4 మిలియన్ యూరోల ప్రైజ్‌మనీ లభించింది. ఈ విజయంతో ప్రస్తుత తరం మేటి క్రీడాకారిణిగా ఆండ్రీవా టెన్నిస్ ప్రపంచంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు.

# అరంగేట్రంలోనే మానవ్ సుతార్ అదుర్స్.. ఆఫ్ఘన్‌పై పట్టుబిగించిన భారత్



మొహాలీలో భారత్-ఆఫ్ఘన్ ఏకైక టెస్టు564 పరుగుల భారీ స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన భారత్‌కెరీర్ లో తొలి టెస్టు ఆడుతున్ స్పిన్నర్ మానవ్ సుతార్‌కు 3 వికెట్లురెండో రోజు ఆట ముగిసేసరికి ఆఫ్ఘనిస్థాన్ 113/5451 పరుగుల భారీ ఆధిక్యంలో టీమిండియాఫాలో-ఆన్ గండంలో ఆఫ్ఘన్ జట్టుఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో టీమిండియా పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. తొలి ఇన్నింగ్స్ లో భారీ స్కోరు సాధించిన గిల్ సేన, అనంతరం బౌలింగ్‌లోనూ చెలరేగి ఆఫ్ఘన్ జట్టును పీకల్లోతు కష్టాల్లోకి నెట్టింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆఫ్ఘనిస్థాన్ 5 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. భారత జట్టు కంటే ఇంకా 451 పరుగులు వెనుకబడి ఉంది. అరంగేట్రం చేసిన లెఫ్టార్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ 3 వికెట్లతో అద్భుత ప్రదర్శన చేశాడు.అంతకుముందు, 564/8 పరుగుల వద్ద భారత్ తన తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. వాషింగ్టన్ సుందర్ (52 నాటౌట్) బాధ్యతాయుతమైన అర్ధశతకం సాధించగా, మహమ్మద్ సిరాజ్ (22) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. సుందర్ హాఫ్ సెంచరీ పూర్తి కాగానే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి, బౌలర్లకు రెండు సెషన్ల సమయం ఇచ్చాడు.తొలి ఇన్నింగ్స్ ఆడేందుకు బరిలో దిగిన ఆఫ్ఘనిస్థాన్ ఆదిలోనే తడబడింది. పదునైన బంతులతో అదరగొట్టిన మానవ్ సుతార్, అబ్దుల్ మాలిక్‌ను తన తొలి వికెట్‌గా పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత ప్రసిద్ధ్ కృష్ణ నిప్పులు చెరిగే బంతితో సెదిఖుల్లా అటల్ వికెట్ తీశాడు. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో బ్యాటర్లపై ఒత్తిడి పెంచిన సుతార్, రహ్మానుల్లా గుర్బాజ్‌ను కూడా ఔట్ చేశాడు.ఒకవైపు వికెట్లు పడుతున్నా, రహ్మత్ షా (43 నాటౌట్) ఒంటరి పోరాటం చేశాడు. ఈ క్రమంలోనే టెస్టు క్రికెట్‌లో 1000 పరుగులు పూర్తి చేసుకున్న తొలి ఆఫ్ఘన్ ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. కెప్టెన్ హష్మతుల్లా షాహిదితో కలిసి 36 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పినప్పటికీ, ప్రసిద్ధ్ కృష్ణ అతడిని ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. కాసేపటికే అఫ్సర్ జజాయ్, సుతార్ బౌలింగ్‌లో రిటర్న్ క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో ఆఫ్ఘనిస్థాన్ ఫాలో-ఆన్ గండంలో పడింది. రేపు ఆటకు మూడు రోజు కాగా, ఆఫ్ఘన్ జట్టును వీలైనంత త్వరగా ఆలౌట్ చేయాలని టీమిండియా భావిస్తోంది.

# ఆఫ్ఘన్‌తో టెస్టు.. 564 పరుగుల వద్ద భారత్ ఇన్నింగ్స్ డిక్లేర్

ఆఫ్ఘనిస్థాన్‌తో ఏకైక టెస్టులో భారత్ భారీ స్కోరు564/8 వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన టీమిండియాశతకాలతో మెరిసిన శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్‌రిషభ్ పంత్, సాయి సుదర్శన్ అర్ధశతకాలుఆఫ్ఘన్ బౌలర్ సలీం సఫీ 6 వికెట్ల ప్రదర్శనఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు భారీ స్కోర్ సాధించింది. రెండో రోజు ఆట రెండవ సెషన్‌లో టీమిండియా తమ తొలి ఇన్నింగ్స్‌ను 8 వికెట్ల నష్టానికి 564 పరుగుల భారీ స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. భారత బ్యాటర్లు శుభ్‌మన్ గిల్ (126), కేఎల్ రాహుల్ (101) శతకాలతో కదం తొక్కారు.ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు పూర్తి ఆధిపత్యం చేలాయించారు. గిల్, రాహుల్ సెంచరీలతో బలమైన పునాది వేయగా, మిడిలార్డర్‌లోనూ పరుగుల వరద కొనసాగింది. రిషభ్ పంత్ (81), సాయి సుదర్శన్ (81) అర్ధశతకాలతో రాణించి జట్టు స్కోరును మరింత పెంచారు. వాషింగ్టన్ సుందర్ 52 పరుగులతో అజేయంగా నిలిచాడు.మహ్మద్ సిరాజ్ 12 బంతుల్లోనే 22 పరుగులు చేయడం విశేషం. అందులో 4 ఫోర్లు, 1 సిక్సు ఉండడం సిరాజ్ దూకుడుకు నిదర్శనం. కొత్త కుర్రాడు మానవ్ సుతార్ 2 ఫోర్లు, 2 సిక్సుల సాయంతో 28 పరుగులు చేశాడు. భారత బ్యాటర్లు విజృంభించినప్పటికీ, ఆఫ్ఘనిస్థాన్ బౌలర్ మహ్మద్ సలీం సఫీ తన అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు.



# పెద్దికి ఊహించని విజయం

## దర్శక,నిర్మాతల ఆనందం




'మేం నమ్మిన విషయాన్ని ప్రేక్షకులు నిజం చేశారు. స్ఫూర్తిదాయకమైన 'పెద్ది' సినిమాని తమ పిల్లలతో కలిసి కుటుంబాలు ఆస్వాదిస్తున్నాయి. రానున్న పది రోజుల్లో 'పెద్ది' మరింత పెద్ద విజయంగా నిలుస్తుంది' అన్నారు బుచ్చిబాబు సానా. ఆయన దర్శకత్వంలో... రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'పెద్ది'. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పించాయి. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సందర్భంగా బాక్సాఫీస్ ఛాంపియన్ పేరుతో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించింది చిత్రబృందం. దర్శకుడు మాట్లాడుతూ 'చాలా పెద్ద విజయం ఇది. ముందస్తు ప్రదర్శనల నుంచే నా ఫోన్ ఆగకుండా మోగుతోంది. నా తొలి చిత్రం 'ఉప్పెన' కంటే పది రెట్లు మించిన స్పందన వచ్చింది. సినిమా చూసినవాళ్లంతా ఎంతో స్ఫూర్తి పొందామని చెబుతున్నారు. రామ్‌చరణ్ పడిన కష్టాన్ని అందరూ గుర్తించారు. ఆయన లేకపోతే ఈ సినిమా లేదు' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల ఆదరణతో అద్భుతంగా దూసుకుపోతోంది 'పెద్ది' చిత్రం. తొలి రోజే రూ.135 కోట్లకుపైగా వసూళ్లు సాధించింది. రామ్‌చరణ్ కెరీర్‌లోనే అత్యుత్తమైన సినిమాగా నిలుస్తూ, రికార్డ్ స్థాయిలో వసూళ్లు సాధిస్తోంది. నిర్మాత రవిశంకర్ యలమంచిలి మాట్లాడుతూ 'తెలుగులో ఇప్పటివరకూ చూడని ఓ కొత్త రకమైన క్రీడా నేపథ్యంలోని సినిమా ఇది. పిల్లలకు ఎంతగానో ఉపయోగపడే చిత్రం. అందుకే ఇంటిల్లిపాదీ వెళ్లి చూడాలని కోరుతున్నాం. దర్శకుడు బుచ్చిబాబు రాసిన కథ, అద్భుతమైన రామ్‌చరణ్ నటన కారణంగా ఈ సినిమా రికార్డు స్థాయిలో వసూళ్లు సాధిస్తోంది' అన్నారు.



# కాక్‌టెయిల్-2 లో నటించడానికి భయపడ్డా: రష్మిక

కొద్ది రోజుల్లో 'కాక్‌టెయిల్ 2'తో ప్రేక్షకుల్ని అలరించడానికి ముస్తాబవుతోంది అందాల తార రష్మిక. ఆమె, షాహిద్ కపూర్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమిది. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో దియా పాత్రలో కనిపించనుంది రష్మిక. ఈ నేపథ్యంలోనే ఓ కార్యక్రమంలో పాల్గొన్న రష్మిక.. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులో నటించడం గురించి నేను అంత సులభంగా నిర్ణయం తీసుకోలేదు. ముఖ్యంగా ఇందులో నటించడానికి నిజంగా భయపడ్డాను. ఎందుకంటే ఇప్పటి వరకు నేను భాగమైన చిత్రాల్లో ఇంత మోడ్రన్‌గా కనిపించలేదు. అందుకే ప్రారంభంలో ఈ చిత్రంలో నటించడం గురించి నేను తీసుకున్న నిర్ణయం సరైందా? కాదా? అనే సందేహం ఉండేది. కానీ అదే సమయంలో ఇంతకు ముందెప్పుడూ ఇలాంటి పాత్రలో చేయలేదు కాబట్టి.. ఇందులో నటించాను' అని చెప్పింది.

# ఫ్యాన్‌కు కుకీస్ పంపిన జూనియర్ ఎన్టీఆర్!




గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కేవలం వెండితెరపైనే కాదు, వంటింట్లో కూడా తన ప్రతిభను చాటుకుంటున్నాడు. ఆయన వండే బిర్యానీ, నాటు కోడి కూర గురించి ఇప్పటికే ఇండస్ట్రీలో పెద్ద టాక్ ఉంది. అయితే, తాజాగా తారక్ తన కుకింగ్ స్కిల్స్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లి.. మొదటిసారి కుకీస్ బేక్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు.ఎన్టీఆర్ తాను స్వయంగా చేసిన కుకీస్ ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేయగా, అది చూసిన సాయి తేజ అనే అభిమాని సరదాగా ఇలా కామెంట్ చేశాడు. "అన్నా, మా ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉన్నారు. మాకు కూడా రెండు కుకీస్ పంపిస్తావా?" అని అడిగాడు. దీనికి తారక్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా, 'కింగ్' సినిమాలోని బ్రహ్మానందం పాపులర్ మీమ్ డైలాగ్‌తో రిప్లై ఇచ్చాడు. "అడ్రస్ పెట్టు.. ఫాస్ట్ గా అడ్రస్ పెట్టు" అని సమాధానమిచ్చాడు. ఎన్టీఆర్ నుండి ఊహించని రిప్లై రావడంతో ఆ అభిమాని షాక్ అయ్యాడు. "అన్నా.. నీ రిప్లై చూసి నా చేతులు, కాళ్లు వణుకుతున్నాయి, కళ్లలో నీళ్లు ఆగడం లేదు. నా జీవితంలో ఇది మర్చిపోలేని క్షణం" అంటూ ఎమోషనల్ అయ్యాడు. అయితే, తారక్ కేవలం రిప్లైతోనే ఆగిపోకుండా, అన్న మాట ప్రకారం ఆ అభిమాని ఇంటికి నిజంగానే కుకీస్ పంపించి తన మనసును చాటుకున్నాడు.ఇక మరో నెటిజన్.. "బిర్యానీ, చికెన్ వండే టైగర్ ఇప్పుడు కుకీస్ కూడా చేస్తున్నారా?" అని జోక్ చేయగా... దానికి కూడా తారక్ అంతే ఫన్నీగా మరో బ్రహ్మానందం మీమ్ డైలాగ్ "మారాయ్.. అన్నీ మారాయ్!" అంటూ రిప్లై ఇచ్చారు. అభిమానులతో ఎన్టీఆర్ చేస్తున్న ఈ సరదా సంభాషణలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.

# విమర్శలు కూడా సృజనాత్మకతగానే చూడాలి



సినిమా అంటేనే కేవలం కల్పిత కథ అని.. అందులోని తప్పొప్పులు నిర్ణయించుకునే పూర్తి విచక్షణ మనపైనే ఉంటుందని నటి అనసూయ భరద్వాజ్ అన్నారు. సమాజంలో జరిగే విషయాలకు సినిమాలతో ముడిపెట్టొద్దని అన్నారు. చిత్రరంగంపై బాధ్యత, సృజనాత్మక స్వేచ్ఛ గురించి ఆమె సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. 'ఒకప్పటి కథలలో నైతికత కనిపించేది. హీరో పాత్రలు స్ఫూర్తిదాయకంగా ఉండేవి. విలన్ పాత్రలు మనం అనుకరించకూడదు అనిపించేలా ఉండేవి. ఈ రోజుల్లో తెరకెక్కే కథల్లో ఈ స్పష్టత లోపిస్తోంది. పాత్రను గొప్పగా చూపించడం కోసం దర్శకులు ఈ గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. ఒక కథను తెరకెక్కిస్తు న్నామంటే.. దాని ప్రభావం ఎలా ఉంటుందనే దానిలో టెక్నికల్ టీమ్ నుంచి దర్శక నిర్మాతలు, నటీనటులు, చివరకు ప్రేక్షకులు కూడా కీలక పాత్రధారులే. అందుకే సినిమా ఎప్పుడూ బాధ్యతాయుతంగా ఉండాలి. సృజనాత్మకత విషయంలో వచ్చిన భేదాభిప్రాయాల వల్ల నేను కొన్ని షోల నుంచి వైదొలిగిన సందర్భాలూ ఉన్నాయి. దానివల్ల నా ప్రతిభకు తగిన అవకాశాలు రావడంలో ఇబ్బందులూ ఎదుర్కొన్నా. అంత కష్టంలోనూ నా సిద్ధాంతాల కోసమే నిలబడ్డాను అని అనసూయ చెప్పారు. సృజనాత్మక స్వేచ్ఛ అనేది చాలా అవసరం. అదే సమయంలో సామాజిక స్పృహ ఉండటం కూడా అంతే ముఖ్యం. సినిమాలు సమాజాన్ని మంచి మార్గంలో ముందుకు నడిపించాలని ఆశించకూడదు. అలాగని సమాజంపై ఎలాంటి ప్రభావం చూపవని కూడా అనుకోకూడదు. సమాజంలో జరిగే ప్రతి విషయానికి సినిమాను నిందించలేం. సోషల్ మీడియాలో చాలామంది ముందుకువచ్చి ఇలాంటి విషయాలపై చర్చలు పెట్టడం, కథల్లో పాత్రలను చూపించే విధానాలను ప్రశ్నించడం, విమర్శనాత్మకంగా ఆలోచించడాన్ని చూస్తుంటే నాకు నిజంగా సంతోషంగా ఉంది. అవసరమైనప్పుడు తప్పులను ప్రశ్నించడం అంటే సృజనాత్మకతపై దాడి చేయడం కాదు, అది సమాజంలో అవగాహన పెంచడం మాత్రమే' అని అనసూయ వివరించారు.

# 80 కేజీల డెడ్‌లిఫ్ట్ ఎత్తడంతో గాయమైంది...

## ఆ సమయంలో మంచానికే పరిమితమయ్యాను: రకుల్ ప్రీత్ సింగ్



ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ తాను గతంలో ఎదుర్కొన్న తీవ్రమైన ఆరోగ్య సమస్య గురించి తాజాగా స్పందించారు. జిమ్‌లో శిక్షణ పొందుతున్న సమయంలో 80 కిలోల డెడ్‌లిఫ్ట్‌ను ఎటువంటి సేఫ్టీ బెల్ట్ లేకుండా ప్రయత్నించడం వల్ల స్లిప్ డిస్క్ బారినపడ్డానని, ఆ గాయం కారణంగా సుమారు 40 రోజుల పాటు మంచానికే పరిమితం కావాల్సి వచ్చిందని ఆమె తెలిపారు.

నేహా ధూపియా, అంగద్ బేడీలు నిర్వహిస్తున్న 'డబుల్ డేట్' టాక్ షోలో తన భర్త జాకీ భగ్నానీతో కలిసి పాల్గొన్న రకుల్, ఆనాటి చేదు అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. "మీ ట్రైనర్‌లు ఏం చెప్పినా సరే, డెడ్‌లిఫ్ట్ చేయడం అనేది అత్యంత ప్రమాదకరమైన వ్యాయామం. అది కేవలం ఒక ఇగో లిఫ్ట్ మాత్రమే. ఆనాడు నేను చేసిన చిన్న పొరపాటు స్లిప్ డిస్క్‌కు దారితీసింది" అని ఆమె పేర్కొన్నారు. ఆ గాయం కారణంగా కనీసం కదలలేని స్థితికి చేరుకున్నానని, నరాల సంబంధిత సమస్యలు కూడా తలెత్తాయని ఆమె వివరించారు.ఎంతో చురుకుగా ఉండే తాను, రోజువారీ పనుల కోసం కూడా ఇతరులపై ఆధారపడాల్సి రావడం తనను మానసిక వేదనకు గురిచేసిందని రకుల్ తెలిపారు. "ఇది కేవలం శారీరక గాయమే కాదు, నన్ను మానసికంగానూ ఎంతో కృంగదీసింది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఆ క్లిష్ట పరిస్థితుల్లో తన భర్త జాకీ భగ్నానీ తనకు అండగా నిలిచి ఎంతో ధైర్యాన్ని అందించారని ఆమె పేర్కొన్నారు.2024 ఫిబ్రవరిలో గోవా వేదికగా వివాహం చేసుకున్న ఈ జంట, తమ వైవాహిక బంధానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను ఈ షోలో పంచుకున్నారు.





# జూలై నుంచి కల్కి-2 రెగ్యులర్ షూటింగ్

ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి సీక్వెల్‌గా రాబోతున్న 'కల్కి 2' అప్‌డేట్ గురించి నాగ్ అశ్విన్ క్లారిటీ ఇచ్చారు. సినిమా పనుల గురించి వివరణ చేస్తూ.. కల్కి 2 షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. వచ్చే జూలై నుండి కంటిన్యూగా షూటింగ్ ప్లాన్ చేశాం. చాలా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసేలా అన్ని సన్నాహాలు జరుగుతున్నాయని నాగ్ అశ్విన్ వెల్లడించారు. ఈ అప్‌డేట్‌తో ప్రభాస్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

# రామ్ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత..

## విజువల్స్‌పై భారీ అంచనాలు



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని దర్శకుడిగా మారి రూపొందిస్తున్న తొలి చిత్రం #RAPO23కి సంబంధించి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ వెలువడింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ తిరునవుక్కరసు (తిరు) భాగమయ్యారు. ఆయన చేరికతో సినిమా సాంకేతిక బృందం మరింత బలోపేతమైంది.తన పుట్టినరోజు సందర్భంగా మే 15న రామ్ ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచిన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి ఆయనే కథ, దర్శకత్వం అందిస్తూ, 'వీర' అనే ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఇది ఒక సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ అని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. రామ్ సోదరుడు కృష్ణ పోతినేని 'రాపో సినిమాటిక్స్' అనే కొత్త బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ప్రస్తుతం శరవేగంగా ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రానికి తిరు కెమెరామెన్‌గా వ్యవహరించనుండటంతో అంచనాలు పెరిగాయి. '24', 'జనతా గ్యారేజ్', 'భరత్ అనే నేను', 'పేట' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన తిరు, రామ్ తొలి దర్శకత్వ చిత్రానికి ఎలాంటి దృశ్యమాన అనుభూతినిస్తారోనని ఇండస్ట్రీలో ఆసక్తి నెలకొంది.

గతంలో 'ఆంధ్రా కింగ్ తాలుకా' (2025) చిత్రానికి గీత రచయితగా పనిచేసిన రామ్, ఇప్పుడు ఏకంగా రైటర్, డైరెక్టర్, హీరోగా బహుముఖ బాధ్యతలు చేపట్టడం విశేషం. తిరు చేరికతో #RAPO23 విజువల్స్ అత్యున్నత స్థాయిలో ఉంటాయని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. త్వరలోనే ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుండగా, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

# యోగాతో ఆరోగ్యవంతమైన, ఆనందమయమైన స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యం

**నంద్యాలలో ఘనంగా ప్రారంభమైన యోగాంధ్ర - 2026**

**ప్రతి ఒక్కరూ యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగస్వాములు కావాలి**

**ప్రతి ఇంటా యోగా.. ప్రతి మనిషికి ఆరోగ్యం - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**




**నంద్యాల బ్యూరో, జూన్ 07 (రిపబ్లిక్ న్యూస్):** "యోగాంధ్ర-2026" ద్వారా ప్రతి ఒక్కరిలో యోగా పట్ల అవగాహన పెంచి, ఆరోగ్యవంతమైన స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఆదివారం ఉదయం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యోగాంధ్ర2026 కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు నిర్వహించిన యోగా ప్రదర్శనలను పరిశీలించి, విద్యార్థులు, యువత, అధికారులు, ప్రజలతో కలిసి యోగా సాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర-2026 కార్యక్రమం జూన్ 7 నుంచి జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు 14 రోజులపాటు నిర్వహించబడుతుందని తెలిపారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, అది శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే జీవన విధానమని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం, సరైన ఆహార నియమాలు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు ఆయుర్దాయాన్ని కూడా పెంచుకోవచ్చని చెప్పారు. యోగా వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరిగి, వ్యక్తిలో ఉల్లాసం, ఉత్సాహం, కార్యదీక్ష మెరుగుపడతాయని వివరించారు. పాఠశాల విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాంధ్ర-2026 కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి గల వారు యోగాంధ్ర పోర్టల్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా ద్వారా శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు జిల్లాలోని ప్రతి మండలంలో యోగా శిక్షణ అందిస్తారని తెలిపారు. ఒక్కో ట్రైనర్ సుమారు 50 మందికి 14 రోజులపాటు యోగా సాధనపై శిక్షణ ఇవ్వనున్నారని చెప్పారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భారీ స్థాయిలో సామూహిక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆయుష్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా, మండల స్థాయిల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. యోగాంధ్ర-2026 కార్యక్రమం విజయవంతానికి కృషి చేస్తున్న యోగా గురువులు,






మాస్టర్ ట్రైనర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఆయుష్ డాక్టర్, డీఎస్‌డీఓ, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, యువత మరియు తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, యోగా శిక్షకులు, విద్యార్థులు, యువత మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వందే భారత్ రైలు ను ఢీకొట్టిన ఆవు

### తృటిలో తప్పిన ఘోర ప్రమాదం ..

**శ్రీ సత్యసాయి ప్రతినిధి, జూన్ 07,(రిపబ్లిక్ న్యూస్):** వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు శ్రీ సత్యసాయి జిల్లాలో తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. హిందూపురం-దేవరపల్లి రైల్వే స్టేషన్ల మధ్య ఆదివారం పట్టాలపైకి ఒక్కసారిగా ఆవు రావడంతో లోకో పైలట్ అప్రమత్తమై ఎక్స్ప్రెస్ రైలను వేద నియంత్రణ చేయగలిగారు. దీంతో ఎక్స్ప్రెస్ రైలులో ఉన్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగాఢిల్లీ నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ దేవరపల్లి సమీపానికి ప్రయాణిస్తున్న ఎక్స్ప్రెస్ రైలు మార్గం మధ్యలో పట్టాలపైకి వచ్చిన ఓ ఆవును బలంగా ఢీకొట్టింది. వేగంగా వెళ్తున్న రైలు ఢీకొనడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందగా, రైలు ముందు భాగం దెబ్బతింది. అదృష్టవశాత్తూ లోకో పైలెట్ అప్రమత్తంగా వ్యవహరించి రైలును నియంత్రించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఒక్కసారిగా రైలు ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఏమి





జరిగిందో తెలియక కొందరు భయాందోళనలకు లోనయ్యారు. అనంతరం రైల్వే సిబ్బంది పరిస్థితిని వివరించడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన కారణంగా సుమారు గంటపాటు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**రక్షణ కంచెలు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు**

దెబ్బతిన్న రైలు భాగాలను పరిశీలించిన అధికారులు అవసరమైన మరమ్మతులు చేపట్టారు. రైల్వే పట్టాలపై పశువులు సంచరించడం సర్వసాధారణంగా మారిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో యజమానులు పశువులను నిర్లక్ష్యంగా వదిలేయడం, పట్టాల వెంట రక్షణ కంచెలు లేకపోవడం కారణంగా ఇటువంటి ప్రమాదాలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఇటువంటి ప్రమాదాలు వల్ల

క్షణాల ఎవరిలోనే వందలాది మంది ప్రయాణికుల భద్రత ప్రశ్నార్థకంగానే ఉంటుందని చెప్పవచ్చు. దీంతో అధిక వేగంతో ప్రయాణించే రైళ్ల మార్గాల్లో రక్షణ కంచెల ఏర్పాటు, పశువుల యజమానులకు అవగాహన కార్యక్రమాలు, గ్రామాల సమీపంలో ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు జాగ్రత్తలే ప్రాణాలను కాపాడుగలుగుతాయి. ఇప్పటికైనా రైల్వే అధికారులు అప్రమత్తమై ప్రమాదాలు నియంత్రించడంలో భాగంగా

# సమాజానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలి

### గౌడ/ఈడిగ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవంలో అతిథుల పిలుపు







**అనంతపురం సంక్షేమం, జూన్ 07,(రిపబ్లిక్ న్యూస్ ):** విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదివి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తద్వారా తమను కంటికి రెప్పలా పెంచిన తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ముఖ్యఅతిథులు పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మండపంలో ఈడిగ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన " ఈడిగ, గౌడ ప్రతిభా పురస్కార అవార్డు ప్రదానోత్సవ " కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్, శ్రీ రేణుక ఎల్లమ్మ సొసైటీ గౌరవ సలహాదారు బుర్రా ఆదినారాయణ గౌడ్, అధ్యక్షుడు జగలేటి నాగేశ్వరరావు గౌడ్, ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేంద్ర కుమార్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు ఈడిగ సంఘం గోపాల్ గౌడ్, ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం గౌడ్, డాక్టర్ శంకర్ గౌడ్, దివాకర్ గౌడ్, స్వరూప్ బాబు గౌడ్, ఈశ్వరయ్య గౌడ్, మార్కండేయ గౌడ్, శంకర్ గౌడ్, సుధాకర్ గౌడ్, ఓబన్న గౌడ్, బలరాముడుగౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, శివయ్య గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఆదివారం ఈడిగ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షులు విశ్వనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో 16వ ప్రతిభ పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ మార్కులు సాధించిన 62 మంది ఈడిగ గౌడ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ముఖ్యఅతిథుల చేతులు మీదుగా అందజేశారు.

**విద్య సమాజాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధం**

ఈ సందర్భంగా వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, ఈడిగ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు విశ్వనాథగౌడ్ లు మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని, మనం ఈ స్థాయికి రావడానికి కారణమైన తల్లిదండ్రులను, మనల్ని ప్రోత్సహించిన వారిని ఎన్నటికీ మరవకూడదని హితవు పలికారు. అవార్డులు అందుకున్న విద్యార్థులు రేపటి సమాజానికి దిక్సూచి కావాలని, విద్య ఒక్కటే మన జీవితాలను, మన సమాజాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధం అని పేర్కొన్నారు. గౌడ, ఈడిగ కులాల అభ్యున్నతికి, విద్యార్థుల ప్రోత్సాహానికి ఇటువంటి పురస్కారాల ప్రదానోత్సవాలు ఎంతో దోహదపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి, ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని ప్రతిభ చాటిన విద్యార్థులను ఈ వేదికపై ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఈడిగ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం నాయకులు మనోహర్ గౌడ్, విజయ్ గౌడ్, శివానంద గౌడ్, ఆదినారాయణ గౌడ్, మహేష్ గౌడ్, లాలెప్ప గౌడ్, మోహన్ గౌడ్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సోమవారంప్రజా సమస్యల పరిష్కార వేదిక

### వేసవి దృష్ట్యా సమయ మార్పు - ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహణ



**నంద్యాల బ్యూరో, జూన్ 07 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించి, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో జూన్ 8వ తేదీ (సోమవారం)న జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాలు, మండల కార్యాలయాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమ సమయాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను నేరుగా సమర్పించడంతో పాటు, వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా, దాఖలు చేసిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు ముందుగా తమకు సంబంధించిన మండల, డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో అధికారులకు వినతులు సమర్పించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలనే జిల్లా స్థాయి వేదికకు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

# బాధిత కుటుంబానికి అండగా కేశవరెడ్డి

### రమేష్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం



**అనంతపురం / గార్లదిన్నె, జూన్ 07,(రిపబ్లిక్ న్యూస్):** కష్టకాలంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్, శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి అన్నారు. గార్లదిన్నె మండలం కల్లూరు ఆర్ఎస్ గ్రామానికి చెందిన రమేష్ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని ధైర్యం చెప్పారు. అనంతరం కుటుంబ అవసరాల కోసం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి సాయం అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్ ఇండియా 'సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమం ప్రారంభం

### జెండా ఊపి ప్రారంభించిన అడిషనల్ ఎస్పీలు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 7)**

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కర్నూలు నగరంలోని కొండారెడ్డి బురుజు వద్ద నిర్వహించిన 'సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమాన్ని అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైక్లింగ్ మరియు వ్యాయామాన్ని దైనందిన అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి శారీరక శ్రమ అవసరమని తెలిపారు. సైక్లింగ్ చేయడం వల్ల శారీరక దృఢత్వం పెరగడంతో పాటు వాహన కాలుష్యం తగ్గి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

ఈ సైకిల్ ర్యాలీ కొండారెడ్డి బురుజు వద్ద ప్రారంభమై ఓల్డ్ కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్ మీదుగా తిరిగి జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలతో పాటు సీఐలు గుణశేఖర్ బాబు, పార్థసారథి, ఆర్ఐలు నారాయణ, పోతల రాజు, ఆర్ఎస్ఐలు మరియు ఏఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com